కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక : 08 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఏప్రిల్ 21, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



# హైదరాబాద్‌లో ఎకో టౌన్

● జపాన్ సంస్థలతో తెలంగాణ ఒప్పందం ● ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 20(తెలుగు వెలుగు):** జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది. కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్‌రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్పీ , నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు వివరాలు 2లో

# చంద్ర బాబుకు మోడీ,రేవంత్,జగన్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,ఏప్రిల్ 20(తెలుగు వెలుగు):** టిడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం నాటికి 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత రాష్ట్రానికి సీఎంగా ఆయన పని చేశారు. ప్రస్తుతం నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ ప్రముఖులు, సినీ నటులు, అధికారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నారు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు తనకు మంచి స్నేహితుడని భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ పోస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మాజీ సీఎం జగన్, మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్



**పెద్దపల్లి,ఏప్రిల్ 20(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో రైతులంతా అల్లాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం పెద్దపల్లిలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా నష్టపోయినరైతులను ఆదుకోవాలని మంత్రులకైనా ఆదేశాలివ్వాలని సూచించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనన్నారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి మీటింగ్లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని, మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అన్నారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతిం టున్నారని మండిపడుతున్నారు. అది కాంగ్రెస్ సౌజన్యంతో జరిగిన సమావేశందారుస్సలాంలో వివరాలు 2లో



# హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

**అలీఘఢ్,20(తెలుగు వెలుగు):** దేశంలోని హిందువులకు ఒకే ఆలయం , ఒకే బావి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) అధినేత మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి. మతపంమైన సామరస్యాన్ని పెంపొందింపచేయాలని వివరాలు 2లో

# ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !



**హైదరాబాద్, 20(తెలుగు వెలుగు):** తెలంగాణలోని నిరుద్యోగులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త అందించారు. టీజీఎస్‌ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే వివరాలు 2లో



# నా ప్రయాణంలో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు

# దొతమిళనాడుపై హిందీని 'రుద్దడమే' త్రిభాషా విధానం, నీట్ లక్ష్యం

- ఉదయనిధి స్టాలిన్ ఆరోపణ



# తెలంగాణకు దశ, దిశ.. గులాబీ జెండానే : కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 20(తెలుగు వెలుగు):** తెలం గాణకు దశ, దిశ గులాబీ జెండానే అని, బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ సమాజం ఎంతో నష్టపోయిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేతలు చేరకల సందర్భంగా మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం, తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకోవడం తెలంగాణ సమాజానికి చారిత్రక అవసరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు కొంత మంది టెంప్ట్ అయి అవకాశమిస్తే మనం తినే గిన్నెలో మట్టిపోసుకున్నట్లు అయిందన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మంచి చేస్తే ఎవరైనా అభినందిస్తారన్నారు. **కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామనడం అనాగరికం..** బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్షనేత కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం అనాగరిక చర్య అని, గతంలో వైఎస్సార్, చంద్రబాబు మంచి పనులు చేశారని, వారిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో వారు చేసిన మంచి పనులుంటే కేసీఆర్ కొనసాగించారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటున్నారని మండిపడ్డారు. కానీ ఆనావాళ్లు తొలగిస్తామని అనడం అనాగరిక చర్య అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 500 రోజులు అయినా ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు వివరాలు 2లో

# ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన ప్రజా ప్రభుత్వం మాది : సీతక్క

**ఆదిలాబాద్,20(తెలుగు వెలుగు):** జల్, జంగల్, జమీన్ నినాదంతో తమ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతుందని, పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. 44 ఏళ్ల కిందట ఇంద్రవెల్లి కాల్పుల్లో మృతి చెందిన



గిరిజనులను స్మరించేందుకు వివరాలు 2లో

# బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

- బత్తుల సిద్దేశ్వర్‌కు ప్రాణ హాని జరిగితే కేంద్రమే బాధ్యత వహించాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్,20(తెలుగు వెలుగు):** బిసిలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. వివరాలు 2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కోరారు. అంతా కలిసి ఒకే గుడికి వెళ్లాలి. ఒకే జలాశయానికి వెళ్లి మంచినీరు తీసుకోవాలని, అప్పుడే వారి మధ్య ఉండాల్సిన సోదర బంధం ఇనుమడిస్తుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘఢ్‌లో ఆయన ఐదు రోజుల పర్యటనకు ఆదివారం వచ్చారు. ఐక్యతకు ప్రతీక దేవుడు, జలం, మరణానంతర అంత్యక్రియలు ఇవన్నీ కూడా సామూహికంగా జరగాల్సి ఉంది.హిందూ సమాజానికి విలువలు, సంస్కారం కీలకం, సాంప్రదాయం, సాంస్కృతిక విలువుల , నైతిక సూత్రాల మూలాలు ఉన్న సామాజిక వ్యవస్థ నిర్మాణంలో అంతా పాలుపంచుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్వయం సేవకులను ఉద్ధేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. సమైక్యత , సామరస్య మూల సిద్ధాంతాలను ఇంటిలోనూ బయట ఎప్పటికప్పుడు తమ సందేశం వెలువరిస్తూ ఉండాలి, ఆచరిస్తూ ఉండాలని కోరారు. సమాజానికి నిర్మాణాత్మక శక్తిగా స్వయం సేవక్‌ల బృందం ఉంటుందని తెలిపారు. పండుగలు వస్తే సామూహికత ఉట్టిపడాల్సి ఉంటుంది. జాతీయవాదం, సామాజిక సహజీవన లక్షణాలు అణువణువునా ద్యోతకం కావల్సి ఉందని చెప్పారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రధాన డిమాండ్ తో బిసి హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆయనతో చర్చించి దీక్షను విరమింప చేయాలని జాజుల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును, రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తోందని ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆయనన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కాని కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బిసి బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ ఒకే పార్టీ ఒకే విధానం ఉన్నట్లయితే ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి ఉద్యమకారుడు, బిసిల డిమాండ్ల సాధన కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కనీసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించకపోవడం అత్యంత బాధాకరమన్నారు . ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, ఈ దశలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. బిసి ఉద్యమకారుని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. రెండు రోజుల్లోనే సిద్దేశ్వరకు మద్దతుగా హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు, బిసి సంఘాలు, కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' త్రిభాషా విధానం, నీట్ లక్ష్యం

### - ఉదయనిధి స్టాలిన్ ఆరోపణ

**చెన్నై,ఏప్రిల్ 20(తెలుగు వెలుగు):** కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ త్రిభాషా విధానం, నీట్, కొత్త విద్యా విధానం (ఎన్ఇపి) అమలు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏదో విధంగా తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' అని తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆదివారం ఆరోపించారు. చెన్నైలోని నందనం ఆర్ట్ కళాశాలలో ఒక ఆడిటోరియంను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఉదయనిధి కేంద్రం 'కుట్ర' పట్ల అప్రమత్తంగా ఉండవలసిందని వారిని కోరారు. నీట్, త్రిభాషా విధానం ద్వారా తమిళనాడులోని విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు.'విద్యపై కేంద్రం కుట్రలు, అది కలిగిస్తున్న ముప్పులను మీరు అర్థం చేసుకోవాలి. మీ వైఖరిపై మీరు గట్టిగా నిలబడితే మన శత్రువులు మనపై నెగ్గజాలరని మీరు గ్రహించాలి' అని ఆయన అన్నారు. రూ. 4.80 కోట్ల వ్యయంతో కళాశాలలో వెయ్యి సీట్ల సామర్థంతో నిర్మించిన ఆడిటోరియానికి ఉదయనిధి ప్రారంభోత్సవం చేశారు. మాజీ ముఖ్యమంత్రరి ఎం కరుణానిధి పేరిట ఆడిటోరియానికి 'కలైర్ కలై అరంగం' అని నామకరణం చేశారు. రాష్ట్రంలో హిందీ 'నిర్బంధం' పట్ల నిరసన సూచకంగా 1986లో నందనం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారని ఉదయనిధి గుర్తు చేశారు.



## హైదరాబాద్‌లో ఎకో టౌన్

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రా మిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరిం చారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాద కరమై పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ కిటాక్యూషు రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది, పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.

## సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతోనే జరిగిందని, వాటికి నిధులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమకూర్చిందని బండి అన్నారు. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ అని, ఆయన ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు మోడీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడన్నారు.ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న నేత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ అని, అంబేద్కర్ పేరును ఉచ్ఛరించే అర్హత కూడా ఒవైసీకి లేదన్నారు.పది లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టారు!దేశంలో ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయని, వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే అని, వీటిని సగానికిపైగా వక్ఫ్ బోర్డు ముసుగులో కొల్లగొట్టారని సంజయ్‌కుమార్ ఆరోపించారు.ఒక్క తమిళనాడులోనే రూ.2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్నారన్నారు. తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకున్నారన్నారు. ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా అని ప్రశ్నించారు.ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లీంలకు ఇవ్వలేదని, వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేయడం లేదన్నారు. ఐదు లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత అని, ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత లెక్కలు చెప్పాలని నిలదీశారు. హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణకు దశ, దిశ.. గులాబీ జెండానే : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేయలేకపోయిందని విమర్శించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఓఆర్ఆర్ లోపల.. ఆ రెండు పార్టీలను నమ్మలేదుకాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కథలు చెప్పినా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు వారి మాటలను నమ్మలేదని కేటీఆర్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓఆర్ఆర్‌లో కాంగ్రెస్ కు ఒక్క సీటు రాలేదని గోషామహల్‌లో మన అభ్యర్థి ఆగమాగం చేయడంతోనే అక్కడ బీజేపీ గెలిచిందన్నారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ రెండూ శత్రువులేనన్నారు. గులాబీ జెండానే తెలంగాణకు గుండె ధైర్యం అన్నారు. చేవెళ్ల, రాజేంద్రనగర్‌లో తప్పకుండా ఉప ఎన్నికలు వస్తాయని అక్కడ కాంగ్రెస్‌కు దిమ్మతిరేగేలా పార్టీ గెలవాలన్నారు.పదకొండేళ్లుగా హిందూ, ముస్లిలను మతం పేరుతో విభజించడం తప్ప ప్రధాని మోదీ చేసిందేమి లేదన్నారు. తెలంగాణకు మోదీ చేసిందేమిటి?మోదీ ప్రభుత్వం తెలంగాణ సమాజానికి చేసిందేమిటి అని కేటీఆర్ ప్రశ్నించారు. మోదీ వచ్చాక తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదన్నారు. ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. మోదీ, రేవంత్ నెగిటివ్ పాలిటిక్స్ తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ ముఖ్యనేతలు రాహుల్, సోనియా గాంధీపై నేషనల్ హెరాల్డ్ కేసులు పెడితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి మాట్లాడలేదని, ఇది రాబోయే రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునేందుకు సంకేతమా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో దాదాగిరీ లేదు..కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క ప్లాట్, వెంచర్, బిల్డింగ్ వద్దకు వెళ్లి దాదాగిరీ చేసే దమ్మున్నోడు లేడని, కానీ కాంగ్రెస్ హయంలో ఎవరికివారే దోచుకున్నంత దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు.ఈ ప్రభుత్వానికి అన్ని నెగిటివ్ పనులే తప్ప పాజిటివ్ పనులు లేవన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం మూసీకి మాత్రం లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. మూసీతో మురిసే రైతులు ఎంతమంది? దాంతో వచ్చే ఆయకట్టు ఎంతా అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన వద్దనడం లేదని, సంక్షేమ పథకాలు నిధులు లేకుండా మూసీకి సోకులు ఎందుకు అని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇండ్లకు రెండు బడ్జెట్ లలో నిధులు ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఒక్క ఇటుక పెట్టలేదన్నారు. దేశ జనాభాలో మూడు శాతం కంటే తక్కువ ఉన్న తెలంగాణ రాష్ట్రం కేంద్రం ఇచ్చే 30ఉత్తమ పంచాయతీ అవార్డులు గెలుచుకుందన్నారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమానంగా తీసుకువెళ్లారని గుర్తు చేశారు.

## నా ప్రయాణంలో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు



**హైదరాబాద్,20(తెలుగు వెలుగు):** సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందంటూ ట్వీట్ చేశారు."నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు.75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం అపురూప అవకాశం.మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తు న్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను.స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను.ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం జనాభా సమర్ధ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు.మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను.నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు.అందరికీ మరోసారి ధన్యవాదాలు." అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !

(మొదటి పేజీ తరువాయి)

నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు.మొత్తం 3038 ఉద్యోగాల్లో డ్రైవర్ -2000 శ్రామిక్ -743 డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) - 84 డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) - 114 డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ - 25 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11 అకౌంట్ ఆఫీసర్స్ - 6 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 7 ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన ప్రజా ప్రభుత్వం మాది : సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాల్పుల్లో మృతి చెందిన 15 కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ట్రైకార్ పథకం కింద ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేశారు.**పోడు భూములకు పట్టాలు కల్పిస్తాం.. సీతక్క...** భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసులకు హక్కులతో పాటు వారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుండే సమర శంఖం పూరించి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మారుమూల గిరి గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇంద్రవెల్లి సంస్కరణ సభకు గతంలో పాలకులు నిషేధజ్ఞలు విధించి కనీసం నివాళులు అర్పించకుండా అడ్డుకున్నారని అన్నారు. పలు గ్రామాలకు రోడ్ల విషయంలో కేంద్రంతో మాట్లాడి అనుమతులు సాధిస్తామని అన్నారు.గిరిజనుల బతుకులు మార్చేది ఎప్పుడు..?అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన సంఘాల నేతలు అన్నారు. గిరిజన అమరవీరుల ఆశయాలు సాధించాలంటే కుటుంబానికి 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల నుండి ఆదివాసులను వెలగొట్టేందుకు పాలక ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని ఆరోపించారు. కనీసం చేనులో బోర్ వెయ్యాలన్న అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, రోడ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నామని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు, ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండెవిటల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ సోయంబాపు రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆదివాసీ సంఘాల నేతలు జగ్గారావు, దుర్గ మేడి , కనకతు కారం, బొంత ఆశా రెడ్డి, ప్రభాకర్, ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ పాల్గొన్నారు.

## జెడి (యు), బిజెపిలది 'అవకాశవాద' పొత్తు

● 'అధికారం' కోసం నితీశ్ పక్షాలు మారుస్తుంటారు: కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆరోపణ

**బక్సార్ (బీహార్),ఏప్రిల్ 20(తెలుగు వెలుగు):** బీహార్‌లో అధికార జెడి (యు), బిజెపి మధ్య పొత్తు 'అవకాశవాదంతో కూడుకున్నది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 'అధికారం' కోసమే పక్షాలు మారుస్తుంటారని కూడా ఖర్గే ఆరోపించారు. బక్సర్‌లో దాల్సాగర్ స్టేడియంలో పార్టీ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఖర్గే ప్రసంగిస్తూ, ఈ ఏడాది ద్వితీయార్థంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రభుత్వానికి అధికార చ్యుతి కలిగించవలసిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'నితీశ్ కుమార్, బిజెపి మధ్య పొత్తు అవకాశవాదంతో కూడుకున్నది. రాష్ట్ర ప్రజలకు అది మంచిది కాదు. నితీశ్ కుమార్ కేవలం పదవి కోసం పక్షాలు మారుస్తుంటారు.మహాత్మా గాంధీని హత్య చేసిన సిద్ధాంతంతో జెడి (యు) చీఫ్ చేతులు కలిపారు' అని ఖర్గే ఆరోపించారు. బీహార్ కోసం రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజీపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానం సంగతి ఏమిటని కూడా ఆయన అడిగారు. ప్రధాని 'అబద్ధాల కర్మాగారాన్ని' నడుపుతున్నారని ఖర్గే ఆరోపించారు. 'ప్రధాని మోడీ 2015 ఆగస్టు 15న బీహార్‌కు వాగ్దానం చేసిన రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజి గతి ఏమిటని బీహార్ ప్రజలు ఆయనను ప్రశ్నించాలి. ప్రధాని 'అబద్ధాల ఫ్యాక్టరీని' నడుపుతున్నారని ఖర్గే ఆరోపించారు.



## ఘనంగా చైతన్య నగర్ నాగదేవత ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు...

### - ప్రత్యేక పూజలు చేసిన రోజాదేవి రంగారావు దంపతులు, పెద్ద భాస్కర్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లోని చైతన్య నగర్ లోనీ నాగదేవత దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కుల పెద్ద భాస్కర్ రావు, స్థానిక భక్తులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగదేవత దేవాలయం కమిటీ మెంబర్లు నరసయ్య, బాలరాజు, నరసింహస్వామి, మాచ సత్యనారాయణ, యాదగిరి, కృష్ణంరాజు, హెచ్ సత్యనారాయణ, అనిల్ కుమార్, మల్లేష్, బాలకృష్ణ, శ్రావణ్ కుమార్, నవీన్ చారి, రమేష్, జి అనిల్, శ్యామ్, శ్రీను, సాయి, కౌశిక్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన సందర్భంగా 10 కింటాల్లా కూరగాయలను పేదలకు పంచిన అభిమానులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన వడ్డేపల్లి రాజేశ్వరరావు అభిమానులు దాదాపు ఏడు రకాల కూరగాయలతో కూడిన 10 క్వింటాళ్ల కూరగాయలను జిహెచ్ఎంసి సిబ్బందికి, కార్మికులకు, పేదలకు ఉచితంగా పంపిణీ చేశారు. కూకట్పల్లికి చెందిన ఆంజనేయులు, కృష్ణంరాజు, నరేష్ ముదిరాజ్, సతీష్, బిట్టు, ప్రీతం కుమార్, శ్రీను, వెంకట్, సతీష్ తదితర యువకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పై అభిమానంతో ఆయన పుట్టినరోజు సందర్భంగా కూరగాయలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావును శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివేకనంద నగర్ మెయిన్ రోడ్‌లో స్పీడ్ బ్రేకర్లు పరిశీలించిన పురేందర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి వివేక నంద నగర్, రామకృష్ణ వీధిలోని స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ప్రక్రియను ఆదివారం పరిశీలించారు. మిత్రమండలి వారి ఆధ్వర్యంలో వివేకనంద మెయిన్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు అదేవిధంగా రామకృష్ణ వీధులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రగతి మహిళా కళాశాల కరస్పాండెంట్ రవీందర్రావు సహకారంతో మా మిత్రులు జి.ప్రసాద్, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, మహేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, అందరి సహాయ సహకారాలతో కాలనీలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగిందని పురేందర్ రెడ్డి తెలియజేశారు. త్వరలోనే ఇంకా మిగిలిన పనులు త్వరలో మొదలవుతున్నాయ నీ రేడియం, పెయింటింగ్, సైన్ బోర్డులు పనులు జరుగుతున్నాయని ప్రజల సౌకర్యాలకు మంచి పనులకు సహకరించిన నా మిత్రులకు నేను చేతులెత్తి నమస్కరించి అభినందనలు తెలుపుతున్నాననీ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి తెలిపారు.



## రజతోత్సవ సభకు కార్యకర్తలను లక్ష టార్గెట్ ...!?

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** టిఆర్ఎస్ పార్టీ ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న సభకు శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి లక్ష మంది కార్యకర్తలను తరలించేందుకు సన్నాక సమావేశం నిర్వహించడం జరిగిందని ఆ పార్టీ శేర్లింగంపల్లి మాజీ కౌన్సిలర్ కొమ్మరిశెట్టి సాయిబాబా, వాళ్ల హరీష్ రావు, మాధవరం రంగారావు వెల్లడించారు. మిద్దెల మల్లారెడ్డి , శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆఫీస్ పెట్ డివిజన్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి డివిజన్ నుండి 5వేల మంది కార్యకర్తలను పోగుచేసే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలియపరిచారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం నుండి లక్షమంది కార్యకర్తలను తీసుకురావాలని కేటీఆర్ ఆదేశించారన్నారు. ఈ సమావేశానికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఏ పార్టీ కూడా ఇంత పెద్ద ఎత్తున సమావేశాన్ని నిర్వహించ లేదని అలాంటిది టిఆర్ఎస్ పార్టీ చేపట్టబోతుందని పేర్కొన్నారు ఈ సభ ప్రతి ఒక్కరికి కనువింపు కలిగే విధంగా ఉండబోతుందనరు. ఈ సన్నాక సమావేశంలో బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, శ్రీనివాసరావు, బాబు మోహన్ మల్లేష్, రవీందర్ రెడ్డి, జనార్దన్ గౌడ్, తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు

## మనిషి దాహం తీర్చడమే మానవత ధర్మం

### • షాద్ నగర్ సర్కార్ దావఖాన వద్ద కొండే మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అంజయ్య యాదవ్







**షాద్ నగర్:** మనిషికి నీటి దాహం తీర్చడమే మానవత ధర్మమని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు . ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని సర్కార్ దావాఖాన వద్ద బీఆర్ఎస్ నాయకుడు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. వేసవికాలంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ మానవత్వాన్ని చాటే సేవా మార్గం చలివేంద్రం ఏర్పాటని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలను పాల్గొని తమ మానవత్వాన్ని చాటాలని కోరారు. మండుటెండలో పాదాచారులకు, సర్కారు దావాఖానాకు వచ్చే రోగులకు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించడం మంచి పరిణామమని, కొండ మల్లేష్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కానుగు ఆనంతయ్య, నాయకులు చెట్ల జంగయ్య, రంగంపల్లి ఆంజనేయులు, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, జర్పుల సుధాకర్, రాజు, నరేష్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట బస్టాప్లో చలివేంద్రం ప్రారంభం...

### • ముఖ్యఅతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించిన జగద్గిరిగుట్ట సిఐ నరసింహ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అవసరమని జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట లాస్ బస్టాప్ వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జగద్గిరిగుట్ట సీఐ నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్షిప్ అసోసియేషన్ వారు గత కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో ప్రశంసలు పొందుతుండడం అభినందనీయమని కొనియాడారు. ఫ్రెండ్స్ వారిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఉప్పల రమేష్ గుప్తా, ప్రకాష్ గుప్తా, భాస్కర్ రెడ్డి, రేపన్ గిరిబాబు, మండల శ్రీనివాస్ గౌడ్, వై హరినాథ్, తీరాల శ్రీనివాస్, పోలేపల్లి శేషారెడ్డి, సరస్వతీ నరేందర్, ద్రోణాచారి, గుట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## "బాబు" సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉండాలి

### • టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు
### • రామేశ్వరం దేవాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేరిట అర్చన, అభిషేక పూజలు • హాజరైన షాద్ నగర్ టిడిపి శ్రేణులు





**షాద్ నగర్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో సుదీర్ఘకాలం ప్రజాసేవలో తరించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు కోరారు. వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆద్యులైన 75 ఏళ్ల చంద్రబాబు జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని పరమ పవిత్ర మహిమానిత్వం గల శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి రామేశ్వరం దేవాలయంలో బక్కలి నరసింహులు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున అర్చన అభిషేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో దేవాలయంలో చంద్రబాబు పేరిట ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కనీ నర్సింలు మాట్లాడుతూ.. చంద్రబాబు జీవితంలో దాదాపు 47 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారనీ, సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన 28 ఏళ్లకే తొలిసారి ఎమ్మెల్యే అయ్యారన్నారు. 30 ఏళ్ల వయసులో మంత్రి అయ్యారనీ ఉమ్మడి, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు పాలనలో తన ప్రత్యేకత చాటుకున్నారనీ రైతు బజార్లు, జన్మభూమి, ఈ–సేవ, ఇంటర్‌లో మూడు ప్రశ్నపత్రాల విధానం, ఇంజనీరింగ్ కాలేజీల పెంపు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్.. ఇలా ఎన్నో సేవలు గుర్తుకొస్తాయనీ తుఫాన్లు, విపత్తుల వేళ సీఎం హోదాలో క్షేత్రస్థాయిలో మకాం వేసి పరిస్థితులు చక్కదిద్దిన తీరు ఆయన పాలనాదక్షతకు నిదర్శనం అన్నారు. పాలనలో తనదైన మార్క్ వేసిన ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారనీ ప్రజల కోసం జైలు జీవితాన్ని అనుభవించారని గుర్తు చేశారు. తెలుగు ప్రజల సేవ కోసమే పుట్టిన చంద్రబాబు ప్రజా సేవలో సుదీర్ఘకాలం సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రత్యేక పూజలు పాల్గొన్న వారిలో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, బూర్గుల కుమార్ గౌడ్, గంధం ఆనంద్, అనుమారి వెంకటయ్య, బాబు నాయక్, అనంతయ్య భాస్కర్ గౌడ్, యాదగిరి, శంకరయ్య, మేడిగ శ్రీనివాస్ జనార్ధన్ శ్రీను, బక్కని జగన్ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లని తల్లి ఆశీస్సులతో గ్రామం సుభిక్షం

### • షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### • చేగూరులో మైసమ్మ పండుగ వేడుకలకు హాజరు
### • మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**షాద్ నగర్ :** గ్రామాలలో అరిష్టం వాటిల్లకుండా అనాదిగా వస్తున్న ఆధ్యాత్మిక ఆచార సంప్రదాయాలను పాటిస్తూ పీడ నివారణ కోసం చేపడుతున్న మైసమ్మ తల్లి పండగ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి పండగ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వాన మేరకు హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్ తో పాటు ఉమ్మడి మండలానికి చెందిన పలువు నాయకులు నియోజకవర్గం నుండి ఇతర నాయకులు పెద్ద ఎత్తున మైసమ్మ తల్లి పండుగకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం స్థానిక మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆహ్వానితులను ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఏకాదశి పైకి వచ్చి ఐక్యతతో గ్రామస్థాయిలో గ్రామ దేవతల పండుగలు జరుపుకోవడం శుభసూచకమని ఎమ్మెల్యే కొనియాడారు. అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మిక చింతనలు గ్రామాల్లో తూచా తప్పకుండా పాటించడం అభినందనీయమని అన్నారు. గ్రామాలకు అరిష్టం వాటిల్లకుండా పూర్వికులు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలాగే కొనసాగుతూ ఉండడం మంచి పరిణామం అన్నారు. గ్రామాల్లో పదేళ్ల తర్వాత ఐక్యత సంతోషాలు కనిపిస్తున్నాయని ఇవి ఎల్లకాలం ఇలాగే కొనసాగాలని ఎమ్మెల్యే శంకర్ ఆశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ యాదవ్ మండలానికి చెందిన ఆయా విభాగాల నాయకులు కార్యకర్తలు ఇతర మండలాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే శంకర్ వెంట ఉన్నారు.



# ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లో విన్ విజన్ కంటి ఆసుపత్రి వారు ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్లక్ష్యం చేయకుండా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా తీసుకోవాలని అన్నారు. ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటుచేసిన విన్ విజన్ హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఇక్కడ కంటి పరీక్షలు చేయించుకున్న వారు నెల రోజుల లోపు ఎప్పుడు హాస్పిటల్ కు వెళ్లిన అక్కడ కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని హాస్పిటల్ సిబ్బంది తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జి.ప్రభాకర్, శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, హరిప్రసాద్, ప్రవీణ్, భగవాన్, రాము, కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు చేసిన కృషి అభినందనీయం...

- టిడిపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి టిడిపి నేత చంద్రబాబు చేసిన కృషి అభినందనీయమనీ కూకట్పల్లి నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జి నందమూరి సుహాసిని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కే పి హెచ్ బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జే ఎన్ టి యు సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నందమూరి సుహాసిని హాజరయ్యారు. మొదట నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం రమ్యా గ్రౌండ్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల ఉమ, జాస్తి రమాదేవి, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, శివ చౌదరి, మణికంఠ వర్మ, రామకృష్ణ, మదన్మోహన్, కంచర్ల శ్రీను, అమ్మా ప్రసాద్, గద్దే సురేష్, రేఖ, ఉప్పు రాము, బత్తుల వేణు, పవన్ మార్ని, రామకృష్ణ పొట్లూరి, కొర్రపాటి కిషోర్, మణిదీప్, నవీన్, వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురులో నూతన గ్రంధాలయ నిర్మాణం చేపట్టాలి..

- డిఎంజేయు రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు,బొడ్డు అశోక్..
- రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌కు వినతి పత్రం..

**నెల్లికుదురు/ఏప్రిల్ 20:** నెల్లికుదురుమండల కేంద్రంలోని నూతన గ్రంథాలయ నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని డి ఎం జే యు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు అశోక్ ఆ సంస్థ చైర్మన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నెల్లికుదురు మండల కేంద్రంలో గ్రంథాలయం శిథిలావస్థలో ఉందని, నూతన గ్రంథాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని సీనియర్ జర్నలిస్టు ఆదివారం హనుమకొండ హరిత కావేరి హెూటల్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ,నెల్లికుదురు మండల కేంద్రంలో దశాబ్దాల కాలంగా శాఖ గ్రంథాలయం శిథిలావస్థలో ఉన్న పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాను రాను పాఠకుల సంఖ్య తగ్గిందన్నారు, వర్షాకాలం వస్తే పరిస్థితి అత్యంత దారుణమని,దేశ గతిని మార్చే పుస్తకాలు తడిసి ముద్ద అవుతున్నాయని, తక్షణమే గ్రంథాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని కోరారు. చారిత్రాత్మక ప్రాంతంలో గ్రంథాలయాన్ని నిర్మాణం చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.




# 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి: కార్పొరేటర్ రోజా దేవి





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వరంగల్లో ఈనెల 27న జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పిలుపునిచ్చారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఈనెల 27న వరంగల్లో జరిగే రజతోత్సవ సభ సన్నాహక సమావేశం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోజాదేవి మాట్లాడుతూ 25 ఏళ్ల బి.ఆర్.ఎస్ పార్టీ గొప్పతనాన్ని 10 ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినటు వంటి అభివృద్ధి పనులు ప్రజలందరికీ తెలియజేయాలని చెప్పారు. ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీని అభిమానించే ప్రతి ఒకరు ముందుకు రావాలని, సభకు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా చలో వరంగల్ పోస్టర్ నీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీష్, బొబ్బిలి రమణారెడ్డి, మధు,ప్రవీణ్, రవీందర్, జై, రాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్,ప్రభాకర్, జగదీష్,అంజి,బాబురావు,సాయి, రవి,రమేష్, నరేష్,వాసు, కృష్ణ, సత్యనారాయణ, కొండల్ రావు, సోమయ్య, బాబు, ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, కుమార్,రామచందర్, రాధిక, రాధా, మాధవి రెడ్డి, అవనీత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కొంపల్లి హైందవ నీమంత్రన్, గాజుల రామారం కె.వి.ఎస్ కన్వెన్షన్, కూకట్ పల్లీ నయినా కన్వెన్షన్ , బేగంపేట్ ఓల్డ్ ఎయిర్పోర్ట్ రోడ్డు తెలంగాణ గార్డెన్ , బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మాజీ మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు

**చిన్న గూడూరు ఏప్రిల్ 20:** డోర్నకల్ నియోజకవర్గంలోని చిన్నగూడూర్ మండలం, ఉగ్గంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తండ్రి బిక్షం గౌడ్ గారు అనారోగ్యంతో మరణించగా,నేడు వారి నివాసానికి చేరుకొని బిక్షం గౌడ్ గారి భౌతికాయనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,శ్రీమతి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు డి యస్ రెడ్యానాయక్, బాణోత్ శంకర్ నాయక్, ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, చిన్నగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంసింగ్, చిన్నగూడూరు మండల బిఆర్ఎస్ యువ నాయకులు వల్లూరి చెన్నారెడ్డి, బొమ్మకంటి వెంకట్ గౌడ్,కురవి మండల బి ఆర్ ఎస్ నాయకులు బొడ శ్రీను నాయక్,డోర్నకల్ బిఆర్ఎస్ నాయకులు మన్యు ప్యాట్నీ,నరసింహులపేట మండల బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు

# పూర్వ విద్యార్థుల ఆ "పూర్వ " సమ్మేళనం

**నెక్కొండ ఏప్రిల్ 20:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ పాఠశాలలో 2013-14 సంవత్సరంలో 10 వ, తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ చల్లా నాగార్జున రెడ్డి , మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది. విద్యార్థులు అలనాటి మధుర స్మృతు లను తలచుకొని భావోద్వేగానికి లోనయ్యారు. అంతే కాకుండా ఆటలు, పాటలు, డాన్స్ లతో మరల పాఠశాల విద్యార్థుల్లా అనందంగా గడిపారు. ముఖ్య అతిథి అయిన నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, అందరూ మంచి నైతిక విలువలతో గడపాలని కోరుకుంటు,ఈ కార్యక్రమం ను విజయవంతంగా నిర్వర్తించి నందుకు అభినందనలు తెలియజేసారు.



## ఘనంగా ఖాదర్ మొయినుద్దీన్ జన్మదిన వేడుకలు





**పరకాల, ఏప్రిల్ 20:** ముస్లిం ఐక్య చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎండి ఖాదర్ మొయినుద్దీన్ జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలో ఘనంగా జరిగాయి. ఆదివారం ఖాదర్ మొయినుద్దీన్ జన్మదినం పురస్కరించుకొని అలాయి బలాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరకాల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొయినుద్దీన్ మాట్లాడుతూ.. కుల మతాలకతీతంగా తనవంతుగా సమాజానికి సేవ చేయాలని, తన పుట్టినరోజును సేవా కార్యక్రమాలకు వినియోగించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఫౌండేషన్ ద్వారా రాబోయే రోజుల్లో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి పాషా, దావూద్ హనీఫ్, ఆర్థోపెటిక్ వైద్యులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్‌ను కలిసిన నాయిని, నేతలు



**హనుమకొండ, ఏప్రిల్ 20 :**హన్మకొండ జై బాపు జై భీం జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం హన్మకొండకు వచ్చిన మాజీ ఎం.పి.. ఏఐసిసి కార్యదర్శి , తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ.వి. శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, తాజా రాజకీయ స్థితిగతులపై చర్చించారు.

## ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్న క్రైస్తవ సోదరులు



**టేక్మాల్, ఏప్రిల్ 20 :** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం సిఎస్ఐ చర్చిలో ఈస్టర్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు సిలువపై మరణించి మరణపు ముల్లును విరిచి తిరిగి మూడవ రోజున తిరిగి లేచిన రోజును ఈస్టర్ పండుగ అంటారు క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు సిలువ చుట్టూ క్యాండిల్స్ వెలిగించి ఘనంగా జరుపుకున్నారు యేసుక్రీస్తు నేను మొదటి వాడను కడపటి వాడను జీవించు వాడను, మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై ఉన్నాను అని ఏసుక్రీస్తు అన్నాడు అని రెవరెండ్ పాస్టర్ పి సంతోష్ వాక్యోపదేశం చేశాడు ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు స్త్రీలు సభ్యులు యవ్వనస్తులు ఈస్టర్ పండుగ ఆరాధనలో పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20 :** నగరంలోని రెండవ డివిజన్ విద్యారణ్యపురిలోని రోడ్డు నంబర్ 3 గుంతల మయంగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్ తో పాటు కాలనీ ప్రజల విజ్ఞాపన మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాశెట్టి శ్రీనివాస్ లావణ్య తో పాటు డివిజన్ స్థానికులు లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి, జగన్ మొజన్ రెడ్డి, స్వామి, తోట రాములు, మూల మధుసూదన్ రెడ్డి, రొండ్ల అశోక్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడగాలులు వల్ల ఇంటిపై కప్పు రేకులు పగిలిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్ జయశంకర్



**భూపాలపల్లి జిల్లా: ఏప్రిల్ 20:**టేకుమట్ల మండలం: రాఘవరెడ్డి పేట గ్రామంలో ఇటీవల అకాల గాలి వాన బీభత్సవానికి ఆ ఊరిలోని నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి శ్రీనివాస్ ఇంటి పై కప్పు రేకులు మొత్తం పగిలిపోవడతో ఆ నీరు పేద కుటుంబం రోడ్డును పడాల్సి వచ్చింది వారు దిక్కు తోచని స్థితిలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి నేను ఉన్నాననే భరోసా కల్పించి వారి సొంత ఖర్చులతో కొత్త రేకులు తీసుకొచ్చి వారి టీం సభ్యులతో కలసి వారి ఇంటి పై రేకులు వేసి మానవత్వాన్ని చాటుకున్నారు అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు

## పూర్వ విద్యార్థుల ఆ "పూర్వ " సమ్మేళనం

**నెక్కొండ ఏప్రిల్ 20:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ పాఠశాలలో 2013-14 సంవత్సరంలో 10 వ, తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిధిగా పాఠశాల చైర్మన్ చల్లా నాగార్జున రెడ్డి , మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది. విద్యార్థులు అలనాటి మధుర స్మృతులను తలచుకొని భావోద్వేగానికి లోనయ్యారు. అంతే కాకుండా ఆటలు, పాటలు, డాన్స్ లతో మరల పాఠశాల విద్యార్థుల్లా అనందంగా గడిపారు. ముఖ్య అతిధి అయిన నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, అందరూ మంచి నైతిక విలువలతో గడపాలని కోరుకుంటు, విజయవంతంగా నిర్వర్తించి నందుకు అభినందనలు తెలియజేసారు.

## యువకుని మృతి పట్ల ప్రగాఢ సానుభూతి ప్రకటించిన నెక్కొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సంఘుని సూరయ్య

**నెక్కొండ ఏప్రిల్ 20 :**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో మూలం రమేష్ (ఆర్.ఎం.పి) కుమారుడు మూలం రఘు వీర్, మృతి చెందగా వారి భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళి అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించిన నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ కారింగుల సురేష్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య,చార్ల సుధీర్ రెడ్డి,ధరవాత్ శివరాం,బోళ్ల రాజు, మాతంగి రాజు, కాట విరస్వామి,కట్కూరి ఉమేష్, సింగం రాజు, సింగరపు రంజిత్ ఒగ్గు వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

- గత బిఆర్ఎస్ పాలనలో రైతు దోపిడీకి గురైండు
- గతంలో దోపిడీకి పాల్పడ్డ వారే ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు.
- పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి.







**కరీంనగర్,ఏప్రిల్20:** పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.మొదట తీగలగుట్టపల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లో ప్రాంభించి తర్వాత చామన్ పల్లి లో,దుబ్బపల్లి లో ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు దోపిడీకి గురయ్యారని క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు దోచుకున్నారని అప్పుడు దోచుకున్న వారే ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాలకు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని,రుణ మాఫీ చేసి చూపించిందని రైతు భరోసా ఇచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,మూల రవీందర్ రెడ్డి,ఆకారపు భాస్కర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కాశెట్టిశ్రీనివాస్,శ్యామ్ సుందర్ రెడ్డి కొలగానిఅనిల్,కొలగాని శ్రీనివాస్,అట్టేపు వేణు,కిరణ్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,దీకొండ శంకరయ్య,జగ్గని కనుకయ్య,సిఏ మమత, పెద్దిగారితిరుపతి,కాంపెల్లి కీర్తి కుమార్, గంగుల దిలీప్,లింగంపల్లి మంగ,బుర్ర గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి







**హనుమకొండ, ఏప్రిల్ 20:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి, అనంతసాగర్, ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సుమారుగా ఎంత ధాన్యం వస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

### మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శన

హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ పాఠశాలలో ఎంజేపి బ్యాక్లాగ్ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ సెంటర్ ఏర్పాటు చేయగా పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నిల్వచేసిన వంటగది, స్టోర్ రూమును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. కూరగాయలు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలన్నారు. భోజన శాల వంటగది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.

## పేదల హక్కులు, పేదలకే దక్కుతాయి

- వక్స్ చట్ట సవరణ-2025 జన జాగరణ అభియాన్



**బయ్యారం, ఏప్రిల్ 20:** వాక్స్ చట్టం పై కేంద్ర ప్రభుత్వం పేదల హక్కులు, పేదల కే దక్కుతాయి ఈ నిర్ణయాన్ని కొంత మంది మైనార్టీ వర్గాలు తప్పు పట్టడాన్ని వ్యతిరేకిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోజిల్లా కార్యశాల,కృతుంగా రెస్టారెంట్ వేదికగా కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో -వక్స్ అమ్మెన్మెంట్ బిల్ -2025 జన జాగరణ కార్యశాలలో సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మౌనిక సుంకర మాట్లాడుతూ దేశంలో రైల్వేకు లేని ఆస్తులు ఒక కమ్యూనిటీ వర్గానికి 9 లక్షల ఎకరాలు ఎట్లా కలిగి ఉంటారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలను మభ్యపెడుతూ,చీకటి ప్రదేశంలో చట్టాలను తెచ్చి వారి చుట్టాలుగా మలుచుకున్నారని దీనిని వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ వక్స్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ చట్టం తెచ్చిందని దీనిని ప్రజలు గమనించాలని కొంత మంది గుత్తేదారులు అధిపత్యంలో వేల లక్షల ఎకరాలు ఎలా కలిగి ఉంటారని ఆ చట్టంపై గతంలో అనేక విమర్శలు ఉన్న నేపథ్యంలో ఈ చట్టాన్ని సవరణ చేయడం జరిగిందని ప్రజలను దీనిని అర్థం చేసుకొని వక్ష చట్ట సవరణ చట్టం ఆమోదం తెలపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్, నాయకులు తుమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు...

- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్,ఏప్రిల్20:** రైతులను నష్టపరిచేలా ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కరంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం మానకొండూరు మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే కొనుగోలు కేంద్రాలు పని చేయాలని, తరుగు పేరిట కోత విధిస్తే చర్యలు తప్పవు అన్నారు. వ్యాపారులు, దళారుల వద్ద ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆర్ తిరుమల్ రెడ్డి, డైరెక్టర్ వందన, పార్టీ తాళ్లపల్లి సంపత్ గౌడ్, నల్ల శ్రీనివాస్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, ఎం రాజయ్య, పిట్టల శ్రీనివాస్,దేవేంద్ర, కొండ్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మీడియేటర్స్ ముఖ్యంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- తెలంగాణ రాష్ట్ర న్యాయసవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరి



**హనుమకొండ, ఏప్రిల్ 20:** ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా చివరి



రోజున తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి న్యాయమూర్తి ప్రసంగిస్తూ "సమాజంలోని వ్యక్తులు, సమూహాల మధ్య వైరుధ్యాలు, సంఘర్షణలను పరిష్కరించుకో వడంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, ఇరుపక్షాల మధ్య వివాదాలలో పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికై నిష్పక్షపాతంగా తమ వంతు సహాయం చేయాలి అని తెలిపారు. సంఘర్షణ ఆరంభ దశలోనే పరిష్కరించబడి నట్లయితే డబ్బు, విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. కమ్యూనిటీ స్థాయిలో వాదనలు, వివాదాల పరిష్కారంలో మధ్యస్థతా తత్వాన్ని ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ద్వారా క్లుప్తంగా తెలియజేయడం జరిగింది. వివాదాలను పరిష్కరించడంలో ఏదైనా సహాయం అవసరమైతే వారు నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను గాని, మండల న్యాయ సేవాధికార కమిటీని గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ మీడియేటర్లకు "ప్రశంసా పత్రాలను" అందజేయడం జరిగింది. సమాజంలో శాంతి, న్యాయం, సామరస్యం కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరింత అవసరమని కమ్యూనిటీ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ, సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## క్రాఫ్ట్ టీచర్ చంద్రశేఖర్ కుటుంబానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి లక్ష రూపాయల చెక్ అందజేత

**బయ్యారం,ఏప్రిల్ 20:** బయ్యారం మండలం జి.కె పేట పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆదివారం పి.ఆర్.టి.యు ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయల చెక్కును అందించారు.అనంతరం ఎమ్మెల్సీ గా గెలుపొంది మొట్ట మొదటి సారిగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చిన పింగళి శ్రీపాల్ రెడ్డిని పిఆర్ టియు బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, హనుమ,ఇస్లావత్ శ్రీనివాస్, ఎలక్షన్ కోఆర్డినేటర్ రామారావు,రవి, శ్రీనివాస్, అజ్మీరా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# " స్టాప్ బెట్టింగ్ సేవ్ లైఫ్" 2k రన్ ప్రారంభించిన సుడా చైర్మన్...

● యువత చెడు వైపు నడువద్దు ● ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ







**కరీంనగర్,ఏప్రిల్20:** యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు మరియు ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సే నో టూ బెట్టింగ్ సేవ్ లైఫ్ అనే నినాదం తో నిర్వహించిన 2k రన్ కార్యక్రమాన్ని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంబించారు. ఈ రన్ నగరంలోని మార్క్ ఫెడ్ గ్రౌండ్ నుండి తెలంగాణ చౌక్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో చాలా మంది యువకులు ఆన్ లైన్ బెట్టింగ్ కి బలై ప్రాణాలు పోగొట్టుకోవడం తీవ్రమైన బాధ గురి చేసిందన్నారు. మన సమాజంలో బెట్టింగ్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యసనంగా మారింది. ఇది మనిషిని ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ సంబంధాల పరంగా నాశనం చేస్తుంది అన్నారు. చిన్న సరదాగా మొదలైన పందెం చివరికి తీవ్రమైన వ్యసనంగా మారి, జీవితాన్ని చీల్చేస్తుందన్నారు. సుడా చైర్మన్ మాట్లాడుతూ బెట్టింగ్ వల్ల వస్తున్న దుష్పరిణామాలు ఎన్నో ఉన్నాయని నష్టపోయిన డబ్బును తిరిగి సంపాదించాలనే ఆశతో వ్యక్తి మరింత లోతుగా పందెంలో చిక్కుకుంటాదన్నారు ఇలాగే కొన్ని కుటుంబాలు విడిపోవడం, ఆత్మహత్యలకు దారితీసే ఘటనలు కూడా జరుగుతున్నాయి అన్నారు. పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బెట్టింగ్ అనేది శాశ్వతమైన విజయాన్ని ఇవ్వదు అన్నారు. ఇది తాత్కాలికమైన మోహం మాత్రమే అని యువత తమ విలువైన సమయాన్ని, శక్తిని ఇలా నాశనం చేయకుండా, చదువులో, కెరీర్‌లో, సృజనాత్మకతలో వినియోగించాలి అని అన్నారు. ప్రభుత్వం బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల అవగాహన పెంచుకొని,బెట్టింగ్ వ్యసనానికి దూరంగా ఉండెలా చూసుకోవాలన్నారు. "పందెం ఒక వ్యసనం, దానిని వద్దనండి" అనే సందేశాన్ని అందరం వ్యాపింపజేయాలి అని కోరారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బెట్టింగ్ మహమ్మారి మీద సిట్ వేయడం గొప్ప విషయమన్నారు. యువత ఉద్యోగాలకు ప్రిపేర్ కావాలని యువ వికాసం లాంటి ప్రభుత్వ పతకాలను సరిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బెట్టింగ్, డ్రగ్స్ లాంటి మహమ్మారిల మీద చేపడుతున్న కఠిన నిర్ణయాల స్ఫూర్తితో యువతని చెడు నుండి పక్కకు మరల్చేందుకు వాటి వల్ల జరిగే నష్టాల మీద అవగాహన కల్పించడం కోసం 2K రన్ అనే సామాజిక కార్యక్రమం చేపట్టిన కరీంనగర్ యువజన కాంగ్రెస్ ప్రతినిధులను అతిథులు అందరూ అభినందించారు. అలాగే ఈ 2K రన్ లో మొదటి బహుమతి గెలుచుకున్న వినయ్ కి 10,000 రూపాయలు నగదు,రెండవ బహుమతి గెలుచుకున్న రణధీర్ కు 5000,మూడవ బహుమతి గెలుచుకున్న సంజీవ్ కి 3000 రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ కూడా అందచేయడం జరిగింది.యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిమ్ ఫహద్, ప్రధాన కార్యదర్శి బత్తిని విష్ణు,అజీమ్,కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అఖిల్, మనకొండూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తోర్తి అరవింద్, కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, బండి శరణ్య, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, నాయకులు కేశవ్, మహేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం











● వారం రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ● బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో 500బోనస్, సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు! ● కొత్తపల్లిలో రూ. 15కోట్లతో బీటి రోడ్డుకు శంకుస్థాపన


**హనుమకొండ, ఏప్రిల్ 20:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై ఉంచిన నమ్మకా నికి, విశ్వాసానికి అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నాకున్న ఏకైక లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జాతీయ రహదారి నుండి మల్లన్న గండి వయా కొత్తపల్లి, తాటికొండ జిట్టేగూడెం వరకు 15కోట్లతో రోడ్డు వెడల్పు మరియు బీటి రోడ్డు నిర్మాణానికి గత నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చెయగా నేడు ఆ శిలాఫలకాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని, బోర్ వెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తపల్లి గ్రామ ప్రజలకు వారం రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసిన రోడ్డు గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసినవేనని మళ్ళీ నేను ఎమ్మెల్యే అయ్యాకనే రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. అలాగే గోవర్ధనగిరి నుండి చిల్పూర్ వరకు గల రోడ్డు అభివృద్ధికి కూడా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయాని అన్నారు. కొత్తపల్లి గ్రామ మహిళల తరపున మహిళా భవనాన్ని మంజూరు చేయాలని ఎంపీ డా. కడియం కావ్య ని కోరారు. అలాగే గ్రామంలో రెండు హైమాస్ లైట్లకు నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులపై కొంతమంది మూరు?లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబందించిన నిధులు వాటి జీవోలు, అవి వచ్చిన తేదీలతో సహా మీడియా ముందు, ప్రజల ముందు ఉంచానని అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేసి బతికే వాళ్ళు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించేవారు, వందల ఎకరాల భూములను కబ్జా చేసేవారు దొంగ మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు సన్నాలకు రూ. 500బోనస్, రేషన్ షాప్ లలో ఉచిత సన్న బియ్యం పంపిణీ, దేశవ్యాప్తంగా రుణ మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే బీజేపీ కి పేద ప్రజల పట్ల ప్రేమ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులకు వాయిదాలు చెల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రెడ్డి నెరవేరుస్తున్నార తెలిపారు. గత 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ తప్పు చేయలేదని, అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇక ముందు చేయాల్సిన అవసరం కూడా నాకు లేదని, ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకొని మా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని చెప్పుకునే విధంగానే నా పని తీరు ఉంటుందని వెల్లడించారు. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. తన ఎంపీ లాడ్స్ నుండి మహిళ కమ్యూనిటీ భవనంతో పాటు హైమాస్ లైట్లకు మంజూరు ఇస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఎంపీ అన్నారు. గత పదేళ్లలో స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిని భ్రష్టు పట్టించి, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన నాయకుడు ఇప్పుడు నిద్ర లేచి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. గత పాలకుల కారణంగా 20 ఏళ్ల వెనక్కి వెళ్లిన స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిని ఇప్పుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని ఎంపీ స్పష్టం చేశారు. ఇప్పటికే మామునూరు ఎయిర్పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబోతున్నాయని పేర్కొన్నారు. వారి గృహప్రవేశానికి కూడా తప్పక వస్తానని అన్నారు. అన్ని రంగాల్లో అనుభవం ఉన్న నాయకుడు కడియం శ్రీహరి గారు అని వారి నాయకత్వంలో స్టేషన్ ఘనపురం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. ఆదివారం లైబ్రరీని ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. విద్య ద్వారానే పేదరికం నిర్మూలించబడుతుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని సూచించారు. మహిళలు సైతం సమయం దొరికినప్పుడల్లా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుడోజు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ పథకం ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వానిదే!

● తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ద్వారా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్కార్ కి ఎనలేని ఆదరణ

● పరకాల ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి

**పరకాల, ఏప్రిల్ 20:** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం పేటెంట్ రైట్స్ ముమ్మాటికీ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానిదే అని పరకాల ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి ఒక ప్రకటనలో అన్నారు.దేశ స్వాతంత్ర్యం అనంతరం (రోటి,కప్డా, మఖాన్) అంటే కూడు, గుడ్డ,నీడ ప్రతి పేదవాడి అందించాలి అనే ఏకైక నినాదంతో భారత దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఇందులో భాగంగా సోనియా గాంధీ సారథ్యంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రాతినిధ్యంలో దేశ ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వాలు మారినా శాశ్వతంగా పకడ్బందీగా ఉండేవిధంగా రూపొందించిన చట్టమే "ఆహార భద్రత చట్టం" ఈ చట్టం ప్రకారమే దేశంలో ప్రతి పేదవాడికి బియ్యం పంపిణీ చేస్తున్నారు కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్న ఉచిత బియ్యం పంపిణీ చేయాల్సిందే ఇది అహార భద్రత చట్టం గొప్పతనం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న నాయకుడుగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో పిసిసి హోదాలో రైతులకు సన్న వడ్లకు బోనస్ మరియు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని, ఇచ్చిన హామీని నెరవేర్చుట లో బాగంగా "ఒక్క దెబ్బకు రెండు పిట్టలు" అనే సామెతకు సరిపడే విధంగా మొదట తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించే దొడ్డు రకం వరి పంటను, సన్న రకం వడ్లు పండించేలా ప్రోత్సాహం అంటే క్వింటాల్ సన్న వడ్లకు 500/- రూపాయల బోనస్ ఇచ్చి మొత్తం ధాన్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి నిల్వ చేయడం జరిగిందని,తెలంగాణ రాష్ట్ర మిల్లర్లతో ఒప్పందం ప్రకారం సన్నబియ్యాన్ని సివిల్ సప్లై కి అందజేయడం జరిగింది. కేంద్రం నుంచి పంపిణీ చేసే దొడ్డు బియ్యానికి బదులు రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని ఉద్దేశంతో సహాచర మంత్రి వర్గంలో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి పేదల కోసం ఎంత డబ్బు ఖర్చు చేసిన పర్వాలేదని రాష్ట్రంలోని పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించారు.



తెలంగాణ ప్రజలనుంచి అర్శధ్వానాలు మొదలవ్వగానే ఓర్వలేని బిజెపి నాయకులు సంకలు గుద్దుకుంటూ ఉచిత బియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిది అంటూ బిజెపి నాయకులు ఉద్దెర మాటలు, అబద్దాలు మాట్లాడు తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం వాట దొడ్డు రకం బియ్యం పథకానికి మాత్రమే అంతెందుకు కేంద్ర ప్రభుత్వం మనకు దాన ధర్మం క్రింది దొడ్డు బియ్యం ఇవ్వడం లేదు తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్ నుంచి మనకు పంపిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటా ను బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తగ్గిస్తూ మోసం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుంచి ట్యాక్స్ రూపంలో 300/- కేంద్రానికి పంపిస్తే.., బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు స్వయంగా తెలంగాణ రాష్ట్రానికి 100/- రూపాయలు మాత్రమే గ్రాంటు గా పంపిస్తున్నారన్నారు. ఇందులోనే దొడ్డు బియ్యం పథకం ఉందన్నది నిజం.ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 100/- ట్యాక్స్ రూపంలో కేంద్రానికి పంపిస్తే.. బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వయంగా 300/-రూపాయలు యూపీకి గ్రాంట్ గా పంపిస్తున్నారని,బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 100/- ట్యాక్స్ రూపంలో కేంద్రానికి పంపిస్తే... బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు స్వయంగా బీహార్ రాష్ట్రానికి 600/- రూపాయలు గ్రాంట్ గా ఇస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వాన్ని దని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకమా...?బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పథకమా...?పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం కేంద్రానిదే అనుకో భారత దేశం మొత్తం ఇవ్వాలి కదా..?కనీసం పక్క రాష్ట్రం బిజెపి ప్రభుత్వమే ఉంది అక్కడైనా ఇవ్వాలి కదా...?వీళ్ల మొఖానికి పేదల కోసం ఏనాడైనా ఆలోచించారా...? అని ప్రశ్నించారు.గడిచిన11 సంవత్సరాల బిజెపి నరేంద్ర మోడీ పాలనలో పేదోడి కోసం ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా కార్పొరేట్ సంస్థలు బడా పారిశ్రా మిక వేత్తల కోసం అనేక రాయితీలు ఇవ్వడం తప్ప, పేదవాడి కోసం, పేదవాడి రక్షణ కవచంగా ఒక్క చట్టమైన తీసుకరా గలిగారా..?పై పెచ్చు దేశంలో కులం,మతం, ప్రాంతం తేడాల ను ఎత్తిచూపుతూ దేశ ప్రజలను విడదీస్తూ విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో సాక్షాత్ పార్లమెంటులో బిజెపి నాయకులు అధికార అహంకారంతో బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్య లు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలంటూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు.దేశ భక్తి కలిగిన ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ఎస్, బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎం డగడుతూ ఉండాలని నా విజ్ఞప్తి అని దాసరి బిక్షపతి పేర్కొన్నారు.

# "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్"

## - కాంగ్రెస్ పాదయాత్ర రాజ్యాంగ పరిరక్షణకు దృఢ సంకల్పం

**భూపాలపల్లి, ఏప్రిల్ 20 :** రాజ్యాంగ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి మండలంలోని ఆముదాలపల్లిలో పాదయాత్ర నిర్వహించింది. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ పాదయాత్రలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కూసన సాంబయ్య, భూపాలపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చంద్రగిరి సురేష్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో రైతులు అల్లాడుతుంటే....

# ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలా?

- వక్ఫ్ బిల్లు వ్యతిరేక పేరుతో బహిరంగ సభలతో రాజకీయాలా?
- వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి పెట్టిన మీటింగ్
- మందిరాలు, గురుద్వారా, వ్యవసాయ భూములను ఆక్రమించుకున్న దోపిడీదార్లు.
- విష సర్పాల కంటే డేంజర్ మజ్లిస్ పార్టీ.
- ముస్లిం ఓట్లు దండుకుని ఆ ముస్లింలకు ద్రోహం చేస్తున్న పార్టీ ఎంఐఎం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్



**పెద్దపల్లి,ఏప్రిల్20 :** అకాల వర్షాలు, వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట దెబ్బతిని రైతులంతా అల్లాడుతుంటే వాళ్లను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలని కనీసం మంత్రులకైనా ఆదేశాలివ్వాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిన్న దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనని పునరుద్ఘాటించారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి నిన్నటి మీటింగ్ లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అని వ్యాఖ్యానించారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని అన్నారు. ఈరోజు మధ్యాహ్నం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్దపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి,స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏమన్నారంటే దారుస్సలాంలో నిన్న మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ స్పాన్సర్డ్ ప్రోగ్రాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కర్త, కర్మ, క్రియగా మారి ఆర్థిక సాయం చేసి నిర్వహించిన సభ. వక్ఫ్ ఆస్తులను కాజేసి ముస్లింల పొట్టకొట్టిన బడా చోర్లంతా కలిసి మీటింగ్ కు హాజరై ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. విష సర్పాలు ఎంతటి ప్రమాదకరమో ముస్లింలపట్ల ప్రేమ నటిస్తూ వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటూ ముస్లింలను మురికి కూపాల్లోకి నెట్టేసిన మజ్లిస్ నేతలు అంతకంటే డేంజర్.అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీగారు. అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు నిరంతరం క్రుషి చేస్తున్న నాయకుడు. అణగారిన వర్గాల జీవితాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నడు. ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేందుకు పంచ్ తీర్థలను ఏర్పాటు చేసిన మహనీయుడు. అంబేద్కర్ కు అసలు సిసలైన వారసుడు మోదీగారే. ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న మహానేత. అంబేద్కర్ స్పూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ. అంబేద్కర్ పేరును ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదు.వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్న నాయకులను నేను అడిగేదొక్కటే సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (సీడబ్ల్యూసీ) నివేదిక ప్రకారం దేశంలో 8 లక్షల ఎకరాలకుపైగా వక్ఫ్ ఆస్తులున్నాయి. వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. వక్ఫ్ ఆస్తుల్లో సగానికిపైగా కొల్లగొట్టింది వక్ఫ్ బోర్డు ముసుగులో పెత్తనం చెలాయిస్తున్న వాళ్లు కాదా? వక్ఫ్ ఆస్తులపై ఏటా 12 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుంటే... ఆ సొమ్మునంతా దిగమింగుతోంది మీరు కాదా?ఒక్క తమిళనాడులోనే 2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకుంది మీరు కాదా? వక్ఫ్ పేరుతో ఇతర మతస్తుల, ఆలయాల, గురుద్వారాల భూములను కొల్లగొట్టింది ఈ దొంగలే కాదా? స్వాతంత్ర్య సమరయోధుల స్మారక చిహ్నాలను, మందిరాల, గురుద్వారా భూములను కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటూ ఆక్రమించుకున్నది నిజం కాదా?తమిళనాడులోని 15 వందల ఏళ్ల నాటి పురాతన చంద్రశేఖర ఆలయ భూములను కూడా వక్ఫ్ భూములను పేర్కొంటూ క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా? హర్యానాలోని గురుద్వారా భూమిని ఆక్రమించుకుంది వాస్తవం కాదా? కర్నాటక లింగాయత్ ల వ్యవసాయ భూమిని, కేరళలలోని క్రైస్తవ మత్స్యకారుల భూములను కూడా వక్ఫ్ భూములని క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా?తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే... అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకుంది నిజం కాదా? ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా?ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లీంలకు ఇచ్చారా? వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేశారా? ఏ ఒక్క పేద ముస్లిం జీవితాన్నైనా బాగు చేశారా? కనీసం పాతబస్తీలో మురికి కూపాల్లో బతుకుతున్న ముస్లింలకు గజం జాగా అయినా ఇచ్చారా?5లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత? ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత? అసలు ఆ సొమ్మంతా ఎటు పోతోంది? ఎవరి ఆధీనంలో ఎన్ని వక్ఫ్ ఆస్తులున్నాయో బహిరంగ చర్చకు సిద్ధమా?మేం వాస్తవాలు మాట్లాడుతుంటే వక్ఫ్ ఆస్తుల్లో హిందువుల జోక్యమా? అంటూ అడ్డగోలుగా మాట్లాడతరా? వక్ఫ్ బోర్డు పేరుతో ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? వక్ఫ్ ఆస్తులను కాజేసినా, వక్ఫ్ పేరుతో హిందువుల, క్రిస్టియన్ల, సిక్కుల భూములను, ప్రార్ధనా మందిరాల భూములను ఆక్రమించుకుంటే ఊరుకోవాలా?హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా? ఎన్ని భూములు ఆక్రమణకు గురయ్యాయి? ఎవరు ఆక్రమించారు? అందులో ఒవైసీ కుటుంబం ఎంత దోచుకుంది? వక్ఫ్ ఆస్తులపై ఏటా ఎంత ఆదాయం వస్తోంది? ఆ సొమ్మును వేటి కోసం ఖర్చు చేస్తున్నారు? పేదల సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశారనే వివరాలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయి రైతులంతా అల్లాడుతుంటే వారిని ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడం ఎంత వరకు కరెక్ట్? గత ప్రభుత్వ హయాంలో పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం ఇవ్వలే. ఈ ప్రభుత్వం అదే పంథా కొనసాగిస్తోంది. ఇకనైనా వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం మంత్రులకు ఆదేశాలివ్వాలని కోరుతున్నా.

---

# కల్లానికి వచ్చిన ప్రతీ గింజ బాధ్యత కొనుగోలు కేంద్రాలదే!








- రైతులకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నాలకు బోనస్ ఇస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, ఏప్రిల్ 20:** కల్లానికి వచ్చిన ప్రతీ గింజను జాగ్రత్తగా చూసుకునే బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం తెలిపారు. ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐ.కే.పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర కో-పరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో రూ. 35లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే గర్నేపల్లి గ్రామంలో ఎఫ్.ఏ.సీ.ఎస్ నందనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అంతకు ముందు గర్నేపల్లి గ్రామంలో రూ. 70లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే రూ. 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, రూ. 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. బీజేపీ, బిఆరఎస్ పార్టీలు అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నాయాని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు సన్నాలకు బోనస్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఒక అడుగు ముందుకు వేసి రైతు సంక్షేమనికి ప్రభుత్వం కృషి చేస్తుంటే అడ్డు పిల్లలు వేయకుండా సహకరించాలని హితవు పలికారు. వెంకటాపూర్ గ్రామంలో ఇప్పటికే 35లక్షలతో సిసి రోడ్లు పూర్తి చేసుకున్నామని, మరో 50లక్షల సిసి రోడ్లకు త్వరలోనే మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ నిధులతో మహిళా భవన నిర్మాణం చేసుకుందామని అలాగేఎస్సీ కాలనీ రోడ్డు, బోర్ వెల్ ను వీలైనంత తొందరలో ఏర్పాటు చేస్తానని తెలిపారు. గర్నేపల్లి గ్రామానికి సంబందించి 70 లక్షలతో దాదాపు అన్ని సిసి రోడ్లు పూర్తి చేసుకున్నామని మరో 30లక్షలు కావాలని అడుగుతున్నారు వాటిని కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కట్టా మనోజ్ రెడ్డి, జఫర్ గడ్ పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో

## ఘనంగా వార్షికోత్సవం

- అలరించిన పాఠశాల పిల్లల నృత్య విన్యాసాలు
- ప్రతిభ చాటిన పిల్లలకు ప్రశంసా పత్రాల పంపిణీ







**పెద్దపల్లి, ఏప్రిల్ 20 :** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం)లో 'పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకలు' ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు రకరకాల, రంగు రంగుల దుస్తులు ధరించి, అందంగా ముస్తాబయ్యారు. 'స్వాగతం' అనే పాటతో ప్రారంభించి ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి పాట వరకు మొత్తం 18 వివిధ రకాల పాటలకు నృత్యం చేస్తూ పిల్లలు చూపరులను ఆనందంలో ముంచెత్తారు. నృత్యకారులు (కొరియో గ్రాఫర్లు) దాసరి శ్రీనివాస్(చిరంజీవి), తాండ్ర ప్రిన్సి, కరుణశ్రీ ల ఆధ్వర్యంలో దేశభక్తి, శాస్త్రీయ, పల్లె పాటలు, సినిమా, సందేశాత్మక గీతాలకు చిన్నారులు అలవోకగా స్టెప్పులు వేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. తమ పిల్లలు ప్రదర్శిస్తున్న నృత్య భంగిమలు వీక్షించిన తల్లిదండ్రులు సంతోషంతో పొంగిపోయారు. నృత్యాలు చేస్తూనే పిల్లలు మధ్యలో వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన పద్యాలు, పాటలు పాడారు. పాఠాలు, పాఠ్యాంశాలపై స్కిట్లను చేసి, ప్రదర్శించారు. అనంతరం పాఠశాలకు ఎక్కువ రోజులు హాజరైన వారు, వార్షిక పరీక్షల్లో అత్యధికంగా మార్కులు సాధించిన పదిమంది బాల బాలికలను గుర్తించి వారికి ఎంఈఓ సిరిమల్ల మహేష్, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, టీచర్లు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఇలాంటి వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. మరో ముఖ్య అతిథి విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిపల్లి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తన శిష్యుడని, అంకిత భావంతో పని చేస్తూ పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈర్ల సమ్మయ్య విద్యా పరమైన సేవలను ఊషన్నపల్లి గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని మహేందర్ రెడ్డి కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు బెస్ట్ స్కూల్ అవార్డు వచ్చిందని, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అన్ని విషయాల్లో పాఠశాల పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నామని, పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ఎంఈఓ మహేష్, విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిపల్లి మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఎపిపిసి ఛైర్ పర్సన్ పెండ్లి స్వరూప, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, బండారి స్రవంతి, డ్యాన్స్ మాస్టర్లు దాసరి శ్రీనివాస్, తాండ్ర ప్రిన్సి, కరుణశ్రీ, ముసుకు మధుకర్, కొమ్ము నరేష్, వెంకటేష్, ప్రదీప్, రాజయ్య, సంపత్, రవి, పిల్లలు, వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పలువురు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సొంటి రెడ్డి

**నెక్కొండ ఏప్రిల్ 20 :** వరంగల్ జిల్లా ముప్పకొండ మండల కేంద్రానికి చెందిన అలంకానిపేట గ్రామ వాస్తవ్యులు మంగిశెట్టి అరుణ -వెంకన్న కూతురు లావణ్య- వెంకటేశ్వర్లు పెండ్లి వివాహమునకు నెక్కొండ మండలం లోని సుమంగళి పంక్షన్ హాల్ లో జరగగా పెళ్లి కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ గారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, అలంకాని పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు కోలా నరేష్ . సీనియర్ నాయకులు ఐలయ్య, మంగిశెట్టి కుమార్ స్వామి, ఎడ్ల సారంగపాణి. లక్కాకుల యాకయ్య, తోకల కుమారస్వామిలు పాల్గొనడం జరిగింది.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# కర్ణాటక నుంచి రాజ్యసభకు వైఎస్ షర్మిల

**అమరావతి:**ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు త్వరలో పదవీయోగం పట్టనుందని ప్రచారం జరుగుతోంది. కర్ణాటక నుంచి కాంగ్రెస్ తరపున ఆమెను రాజ్యసభకు పంపాలని ఆ పార్టీ హైకమాండ్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీని విస్తరించడంతోపాటు కర్ణాటకలోనూ బలంగా ఉన్న రెడ్డి సామాజికవర్గం, క్రిస్టియన్ ఓట్లను ఆకర్షించడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని అంటున్నారు. అంతేకాకుండా తమ పార్టీ నేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ప్రాధాన్యమిస్తున్నామని రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చెప్పుకోవాలని కాంగ్రెస్ భావిస్తోందని అంటున్నారు.కర్ణాటకలో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాల్లో ఒకటి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు కేటాయించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. గత సార్వత్రిక ఎన్నికల ముందు తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసినప్పుడే షర్మిలను రాజ్యసభకు పంపుతామని ఆ పార్టీ పెద్దలు హామీ ఇచ్చిరాంటున్నారు. దీంతో వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో షర్మిలను రాజ్యసభకు పంపాలని



నిర్ణయించారని అంటున్నారు. రాజ్యసభలో బలమైన గొంతుక అవసరం అవ్వడం, షర్మిల కూడా వాగ్ధాటి ఉన్న నాయకురాలు కావడంతో ఆమెను రాజ్యసభకు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది.షర్మిలకు రాజ్యసభ ఇవ్వడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని కాంగ్రెస్ లెక్కలేసుకుంటోంది. బలమైన సామాజిక నేపథ్యంతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో షర్మిల తండ్రి రాజశేఖర్ రెడ్డికి ఉన్న గుర్తింపు వల్ల షర్మిలకు పదవి ఇవ్వడం రాజకీయంగా ఉపయోగపడుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రస్తుతం ఎలాంటి అధికారిక పదవి లేకపోవడం వల్ల షర్మిల పోరాటానికి తగిన గుర్తింపు రావడం లేదని అంటున్నారు. ఏపీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన నుంచి ఆమె వెన్నుచూపని పోరాటం చేస్తూనే ఉన్నారు. అయితే ఏపీలో కాంగ్రెస్ స్థానాన్ని వైసీపీ ఆక్రమించడంతో ఆమె ప్రయత్నాలకు తగిన మద్దతు లభించడం లేదంటున్నారు.షర్మిలను రాజ్యసభకు పంపడం ద్వారా ఏపీలోని పాత కాంగ్రెస్ శ్రేణులకు నమ్మకం కలిగించాలని కాంగ్రెస్ భావిస్తోంది. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేస్తామని చెప్పడం ద్వారా ఇతర పార్టీల్లో ఉన్న కాంగ్రెస్ కేడర్ ను తిరిగి ఆకర్షించాలని చూస్తోంది.

ఇందు కోసం తెలంగాణ, కర్ణాటకల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల సహ కారం తీసు కోవాలని కూడా ఆలోచన చేస్తోందంటున్నారు. ఏ విషయంపైన అయిన స్పష్టమైన వైఖరి ప్రదర్శించగల నేర్పు, మాట తీరు కూడా షర్మిలకు అదనపు అడ్వాంటేజ్ అయిందని అంటు న్నారు. ఆమెలా జనాలను ఆకట్టుకునేలా మాట్లాడే వారు ఆలోచిస్తోందని అంటున్నారు.

# నాలుగు దశాబ్దాల తరువాత ఎగిరిన టీడీపీ జెండా



**విశాఖ:**ఎట్టకేలకు విశాఖ కార్పోరేషన్ మీద టీడీపీ జెండా ఎగిరింది. దీంతో నాలుగు దశాబ్దాల టీడీపీ కల నెరవేరింది. ఇప్పటికి 37 ఏళ్ళ క్రితం విశాఖ కార్పోరేషన్ ఏర్పాటు అయితే టీడీపీ ఒకే ఒక మారు గెలిచింది. 1987లో టీడీపీ తరపున మేయర్ గా డీవీ సుబ్బారావు గెలిచారు.ఆ తరువాత మళ్ళీ గెలుపు పిలుపు ఆ పార్టీ వినలేదు. 2005లో కార్పోరేషన్ కాస్తా మరిన్ని వార్డులతో కలుపుకుని గ్రేటర్ గా పదోన్నతి చెందింది. ఆ తరువాత 2007లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ కార్పోరేషన్ లో అతి పెద్ద పార్టీగా నిలిచింది. అయినా ఆనాడు వైఎస్సార్ ప్రభుత్వం ఇండిపెండెట్ల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ మేయర్ ని గెలిపించారు.అలా టీడీపీకి రెండో చాన్స్ తప్పింది 2012లో ఆ కార్పోరేషన్ పదవీకాలం పూర్తి అయింది. 2014లో టీడీపీ గెలిచినా కార్పోరేషన్ ఎన్నికలు జరిపించలేదు. ఆనాడు జరిపించి ఉంటే టీడీపీ బంపర్ మెజారిటీతో గెలిచేది. అదిగో ఇదిగో అని టీడీపీ కాలయాపన చేసింది. ఈలోగా 2019లో ఓటమి సంభవించి టీడీపీ అధికారాన్ని కోల్పోయింది.ఇక ఏపీలో అధికారంలోకి వచ్చిన వైసీపీ 2021లో ఎన్నికలు జరిపించి తనకు ఉన్న అధికారాన్ని అన్ని శక్తులను ఉపయోగించి జీవీఎంసీ పీఠాన్ని గెలుచుకుంది. ఇక పురపాలక చట్టంలో అవిశ్వాసం నాలుగేళ్ల పాటు పెట్టరాదు అని చేసిన సవరణల కాలంగా నాలుగేళ్ళ పాటు వైసీపీ మేయర్ పీఠం మీద ఉండగలిగింది. ఈ ఏడాది మర్చితో ఆ గడువు పూర్తి కావడంతో టీడీపీ కూటమి అవిశ్వాసం పెట్టి మరీ వైసీపీని ఓడించింది.అలా దాదాపుగా నాలుగు దశాబ్దాల తరువాత జీవీఎంసీ పీఠం టీడీపీ పరం అయింది. టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ కొత్త మేయర్ కాబోతున్నారు. ఆయన ఫ్లోర్ లీడర్ గా కార్పోరేషన్ లో నాలుగేళ్ళ పాటు పనిచేశారు. నిజానికి 2021లో టీడీపీ గెలిస్తే ఆయనకే చాన్స్ ఇవ్వాల్సి ఉంది. ఆయననే అభ్యర్థిగా ప్రకటించారు. ఇపుడు ఆ మాట నిలబెట్టుకుంటున్నారుఇదిలా ఉంటే శనివారం ఉత్కంఠగా సాగిన జీవీఎంసీ అవిశ్వాసం మీద సమావేశంలో మేయర్ ని దించడానికి అవసరం అయిన 74 మంది కార్పోరేటర్ల మద్దతు కూటమికి దక్కింది. దాంతో చాలా ఈజీగా అవిశ్వాసం నెగ్గింది. జీవీఎంసీలో మారిన బలాబలాలను చూస్తే కనుక ఇలా ఉన్నాయి.అధికార టీడీపీకి 49 మంది, వైసీపీకి 30 మంది, జనసేనకు 14 మంది, బీజేపీకి 2, సీపీఐకి 1, సీపీఎంకి 1 ఉన్నారు. మొత్తం జీవీఎంసీలో 98 కార్పోరేటర్లు ఉండగా ఒక సీటు ఖాళీగా ఉంది. మేయర్ ని దించడానికి మూడింట రెండు వంతులు మెజారిటీ ఉండాలి. దాంతో అవసరమైన 74 మంది కార్పోరేటర్ల మద్దతుని కూటమి సాధించింది. అలా జీవీఎంసీ మేయర్ పీఠం కూటమి పరం అయిపోయింది.

# బుల్లెట్ మిస్ ఫైర్ కెనడాలో భారతీయ విద్యార్థిని దుర్మరణం

**కెనడా:**కెనడాలో హిందూ దేవాలయాలపై దాడులు, భారతీయులపై జరుగుతున్న వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్న తరుణంలో తాజాగా మరో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. బుధవారం ఒంటారియోలో జరిగిన కాల్పుల్లో హర్‌సిమ్రత్ రంధవా అనే భారతీయ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. ఈ విషయాన్ని టొరంటోలోని భారత రాయబార కార్యాలయం గురువారం ధృవీకరించింది.

హమిల్టన్‌లోని ఓ కళాశాలలో చదువుతున్న హర్‌సిమ్రత్, స్థానిక బస్టాప్ వద్ద వేచి ఉండగా దుండగుడి కాల్పులకు బలయ్యింది. ఒక కారులో వచ్చిన దుండగుడు, బస్టాప్‌లో ఆగి ఉన్న మరో వాహనంలోని వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాడు. దురదృష్టవశాత్తు ఆ బుల్లెట్లలో ఒకటి లక్ష్యం తప్పి హర్‌సిమ్రత్‌కు తగలడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సం



ఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న హర్‌సిమ్రత్‌ను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాల్పులు జరిగిన వెంటనే రెండు వాహనాలు అక్కడి నుంచి పరారయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.హర్‌సిమ్రత్ మృతి పట్ల కెనడాలోని భారత కాన్సులేట్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అమాయక విద్యార్థిని కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంది. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది.ఇటీవల ఒట్టావా సమీపంలోని రాక్‌లాండ్ ప్రాంతంలో ఒక భారతీయ వ్యక్తి కత్తిపోట్లకు గురై మృతి చెందిన ఘటన మరవకముందే, ఈ కొత్త సంఘటన కెనడాలో ఉంటున్న భారతీయుల్లో భయాందోళనలు కలి గిస్తో ంది. ఆ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి విచా రిస్తున్నారు.కెనడాలో వరుసగా జరుగుతున్న ఇటువంటి దా డులు భారతీయ సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలపై కెనడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, భా రతీయుల భద్రతకు భరోసా ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# మిథున్ రెడ్డిని ఇరికించేసిన సాయిరెడ్డి రూ.100 కోట్ల అప్పు



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇరికించేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం సిట్ విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి పాత్రపై తనకు ఎలాంటి సమాచారం లేదంటూనే అరబిందో ఫార్మా నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించానని చెప్పడం గమనార్హం. లిక్కర్ వ్యాపారానికి సంబంధించి ఆధాన్, డి-కాక్ కంపెనీలకు 12 శాతం వడ్డీతో అప్పు ఇప్పించానని చెప్పడంతో లిక్కర్ వ్యాపారంలో మిథున్ రెడ్డి ఉన్నట్లు పరోక్షంగా చెప్పినట్లైందని అంటున్నారు.లిక్కర్ స్కాంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట హాజరైన విజయసాయిరెడ్డి ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన లిక్కర్ పాలసీపై సిట్ అధికారులు తనను నాలుగు ప్రశ్నలు వేశారని, వాటి అన్నింటికీ సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు. అయితే లిక్కర్ వ్యాపారానికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, ఆ పార్టీ నేత రాజ్ కసిరెడ్డి అలియాస్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన కీలక విషయాలను మీడియా ఎదుట విజయసాయి వెల్లడించారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో హైదరాబాద్, తాడేపల్లిలోని తన ఇళ్లలోనే రెండు సమావేశాలు జరిగినట్లు విజయసాయిరెడ్డి వివరించారు. 2019 అక్టోబరు, నవంబర్, డిసెంబర్ తర్వాత లిక్కర్ పాలసీపై తనకు ఎలాంటి సమాచారం లేదని, అంతా రాజ్ కసిరెడ్డి మాత్రమే చూసుకున్నారని విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఇదే సమయంలో లిక్కర్ పాలసీ ద్వారా అనుచితంగా లబ్ది పొందారని అంటున్న అదాన్ డిస్టలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనుక మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి ఉన్నారని విజయసాయి తెలిపారు. ఆ ఇద్దరు వ్యాపారం చేసుకుంటామంటే అరబిందో కంపెనీ నుంచి తాను రూ.100 కోట్లు అప్పు ఇప్పించానని తెలిపారు. ఇందులో అదాన్ డిస్టలరీస్ కి రూ.60 కోట్లు, డికాక్ సంస్థకు రూ.40 కోట్లు అరబిందో శరత్ చంద్రారెడ్డి సమకూర్చారని వివరించారు. అదాన్ డిస్టలరీస్ కి ఇచ్చిన రూ.60 కోట్లు వడ్డీతో కలిసి తిరిగి ఇచ్చేశారని, డికాక్ తీసుకున్న రూ.40 కోట్లలో అసలు మాత్రమే ముట్టిందని చెప్పారు. దీనిపై ఇంకా వివాదం కొనసాగుతోందన్నారు.దీంతో మద్యం వ్యాపారంలో మిథున్ రెడ్డి పాత్రను విజయసాయిరెడ్డి బయటపెట్టినట్లైందని అంటు న్నారు. మద్యం వ్యాపారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పిన విజయసాయిరెడ్డి... వైసీపీలోని కీలక నేతలైన మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డిపై సిట్ అధికారులకు స్పష్టమైన సమాచారం ఇచ్చారని ప్రచారం జరుగుతోంది. దీంతో వారిపై సిట్ ఎలాంచి ఉత్కంఠకు గురిచేస్తోంది.

# భార్య వివాహేతర సంబంధం నేరం కాదు

## : హైకోర్టు సంచలన తీర్పు

**ఢిల్లీ:**భార్యను ఆస్తిగా భావించే కాలం చెల్లిందని, మహాభారతంలోని ద్రౌపది ఉదంతాన్ని గుర్తు చేస్తూ ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహేతర సంబంధాన్ని నేరంగా పరిగణించలేమని స్పష్టం చేస్తూ.., తన భార్య ప్రియుడిపై చర్యలు తీసుకోవాలని కోరిన భర్తకు నిరాశ ఎదురైంది. ఈ తీర్పు వివాహిత ప్రియుడికి ఊరట కలిగించగా, భార్య ప్రవర్తనతో ఆవేదన చెందిన భర్తకు షాక్‌లా తగిలింది.

వివరాల్లోకి వెళితే.., ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తి తన భార్య మరొక వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉండటాన్ని గుర్తించాడు. తన భార్య హద్దులు మీరి ప్రవర్తిస్తోందని, ఆమె ప్రియుడితో శారీరక సంబంధం నేరమని ఆ భర్త కోర్టును ఆశ్రయించాడు. ఒక హోటల్ గదిలో తన భార్య ప్రియుడితో కలిసి ఉన్నట్లు కూడా అతడు ఆరోపించాడు.ఈ కేసు మొదట మెజిస్ట్రేట్ కోర్టుకు రాగా, ప్రియుడిని దోషిగా చూడటం సరికాదని తీర్పు వెలువరించింది. దీంతో అతడికి ఊరట లభించింది. అయితే, భర్త సెషన్స్ కోర్టును ఆశ్రయించగా, మెజిస్ట్రేట్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ ప్రియుడికి నోటీసులు జారీ చేసింది.దీంతో తనపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వివాహిత ప్రియుడు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ కీలక వ్యాఖ్యలు




చేశారు. ఒక స్త్రీని భర్త తన ఆస్తిగా చూడటం వినాశకరమైన పరిణామాలకు దారితీస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మహాభారతంలోని ద్రౌపది ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ద్రౌపదికి ఐదుగురు భర్తలు ఉన్నప్పటికీ, వారిలో ఒకరైన ధర్మరాజు ఆమెను జూదంలో పణంగా పెట్టాడని గుర్తు చేశారు. మిగిలిన నలుగురు భర్తలు ప్రేక్షక పాత్ర వహించడం వల్ల, ద్రౌపది తన గౌరవం కోసం నిలబడే అవకాశం కోల్పోయిందని కోర్టు పేర్కొంది.మహిళను ఒక ఆస్తిగా పరిగణించడం ఎంతటి ప్రమాదకరమో మహాభారత యుద్ధం నిరూపించిందని, దాని ఫలితంగా భారీ ప్రాణనష్టం సంభవించిందని జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ తెలిపారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 497 ప్రకారం వివాహేతర సంబంధాన్ని నేరంగా పరిగణించడం రాజ్యాంగ విరుద్ధమని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.స్త్రీని ఆస్తిగా చూడటం సరైనది కాదని, మహాభారత కాలం నాటి ఆలోచనలకు ఇప్పుడు కాలం చెల్లిందని న్యాయమూర్తి స్పష్టం చేశారు. వివాహేతర సంబంధం అనేది నైతికతకు సంబంధించిన విషయమని, దానిని నేరంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు గతంలోనే తేల్చి చెప్పిందని ఆమె అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకుని, భర్త చేసిన ఫిర్యాదు కేసును రద్దు చేసే అవకాశం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.చివరికి, సెషన్స్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ప్రియుడు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. దీంతో వివాహేతర సంబంధం నేరమని వాదిస్తున్న భర్తకు ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తన భార్య వివాహేతర సంబంధంపై చర్యలు తీసుకునే అవకాశం లేదా అని ఆ భర్త ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ తీర్పు సమాజంలో తీవ్ర చర్చకు దారితీసే అవకాశం ఉంది.

## సీజ్ ది షిప్ బియ్యం ఏమైంది టీడీపీ ఎమ్మెల్యే సంచలనం



**కాకినాడ :**డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించిన సీజ్ ది షిప్ వ్యవహారం ఏమైంది. బియ్యం అక్రమ రవాణా పై చేసిన ప్రకటనలు ఏమయ్యాయి. కాకినాడ లో అక్రమ బియ్యం రవాణా వ్యవహారం ఎందుకు చల్లబడిపోయింది. ఇప్పుడు ఈ ప్రశ్నలు సామాన్యుల్లో కాదు.. అధికారంలో ఉన్న టీడీపీ ఎమ్మెల్యేల్లోనూ సందేహంగా మారుతోంది. అసలు ఏం జరిగిందో ఆ దేవుడికే తెలియాలంటూ కామెంట్స్ చేస్తు న్నారు. అదే సమయంలో మంత్రులు ప్రకటనలకే పరిమితం కావటాన్ని నిలదీస్తున్నారు.ఆ బియ్యం ఏమయ్యాయికాకినాడ పోర్టులో కొద్ది నెలల క్రితం డిప్యూటీ సీఎం పవన్.. మంత్రి మనోహర్ బియ్యం అక్రమ రవాణా పైన సంచలన వ్యాఖ్యలు చేసారు. బియ్యం అక్రమంగా తరలిస్తున్నారంటూ నేరుగా ఆ షిప్ పరీక్షించటానికి వెళ్లిన డిప్యూటీ సీఎం సీజ్ ది షిప్ అంటూ ఆదేశించారు. అప్పట్లో ఈ అంశం వైరల్ అయింది. ఆ తరువాత బియ్యం అక్రమ రవాణా గుట్టు రట్టు చేస్తామని సిట్ ఏర్పాటు చేసారు. ఇక.. నాడు సీజ్ ది షిప్ అంటూ నిలిపివేసిన షిప్ ను కేంద్రం జోక్యంతో ఆఫ్రికాకు పంపిన ట్లు ఆ తరువాత స్పష్టం అయింది. ఇక.. మంత్రి మనోహర్ పలు ప్రాంతాల్లో బియ్యం కేంద్రాలను పంపిణీ చేసారు. కాగా, కాకినాడ పోర్టులో ఆ బియ్యం రవాణాలో ఎవరి పాత్ర తేల్చారు.. అసలు ఏం జరిగిందనేది టీడీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలతో సంచలనంగా మారుతోంది.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంచలన చేసారు.

## మందుబాబుల కోసం ఇక మినీ బార్లు



**అమరావతి:**ఏపీలో లిక్కర్ అమ్మకాలు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరు వాత కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. ప్రయివేటు వ్యక్తులకే మద్యం దుకాణాలు అప్పగించింది. ఇదే సమయంలో రూ 99 క్వార్టర్ మద్యం కు డిమాండ్ పెరిగింది. ఈ సమయంలోనే కొత్త బార్ల పాలసీ పైన ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తోంది. కాగా, మద్యం దుకాణాల వద్దే మందుబాబులు లిక్కర్ తీసుకొని.. అక్కడే ఉండటం సమస్యగా మారుతోంది. దీంతో.. ఇప్పుడు ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు సమర్పించింది. పర్మిట్ రూమ్స్ కు అనుమతి ఇవ్వాలని కోరింది.షాపుల వద్దే తాగుతూమద్యం దుకాణాల వద్దే మందుబాబులు నిలబడి సేవిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ తరహా మద్యం అమ్మకాల పైన ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం మద్యం దుకాణాల వద్ద తాగేందుకు అనుమతి ఇవ్వద్దని సిఫార్సు చేసింది. అయితే, మందుబాబులు మాత్రం దుకాణాల వద్దే రోడ్ల మీద మద్యం తీసుకుంటున్నారు. దీంతో, ఇప్పుడు ఎక్సైజ్ శాఖ కీలక ప్రతిపాదనలు చేసింది. గతంలో మద్యం షాపులకు అనుబంధంగా నిలబడి మాత్రమే తాగేందుకు వీలుగా ఏర్పాటుచేసే పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వొద్దని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. కాగా, ఇప్పుడు దాని వల్ల తలెత్తే ఇబ్బందులను వివరించడం లో ఎక్సైజ్ అధికారులు విఫలమయ్యారు. పర్మిట్ రూమ్‌ల రద్దు నిర్ణయం వల్ల ప్రభుత్వం రూ.175 కోట్ల ఆదాయం కోల్పోయిన విషయాన్ని వివరిస్తున్నారు.

## భక్తుల కానుకలపై కీలక నిర్ణయం



**తిరుమల:**టీటీడీ వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. భక్తులకు దర్శనం.. వసతితో పాటుగా సదు పాయాల విషయంలో సాంకేతికత వినియోగంలోకి తెస్తోంది. భక్తులకు ఏఐ ఆధారిత సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకల డిపాజిట్లపై టీటీడీ దృష్టి పెట్టింది. వడ్డీ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ప్రణాళికలు అమలు చేస్తోంది. ఇప్పటికే ఈ విషయంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయాలకు సిద్దం అవుతోంది.భక్తుల కానుకులపైశ్రీవారికి పెద్ద సంఖ్యలో భక్తులు నిరంతరం కానుకలు సమర్పిస్తూ ఉంటారు. హుండీలో సమర్పించే కానుకలు.. డిపాజిట్ల పైన టీటీడీ ఇప్పుడు పూర్తి స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించింది. స్వామి సొమ్ముకు భద్రతతో పాటు వహిస్తోంది.

## రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

**గద్వాల :** గద్వాల జిల్లాలో గత అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఇటిక్యాల మండలంలోని 44వ జాతీయ రహదారిపై ప్రియదర్శి హొటల్ వద్ద కారు అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నుంచి నంద్యాలకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ధర్మారెడ్డి అనే వ్యక్తి కుటుంబీకులతో కలిసి ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు నంద్యాలకు వెళు



న్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఆరుగురు ఉన్నారు. ఆరుగురిలో నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కాకనూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు పుల్లారెడ్డి, లక్ష్మిసుబ్బమ్మ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగతా క్షతగాత్రులను హైవే అంబులెన్స్, 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా నలుగురు పరిస్థితి సైతం విషమంగా ఉన్నట్లు సమాచారం.

## భూ భారతి చట్టం అవగాహన సదస్సు



**గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం, ధరూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి గద్వాలకు హెలికాప్టర్ లో ఉదయం 9:30 నిమిషాలకు చేరుకున్న మంత్రికి, ఎంపీకి స్వాగతం పలికారు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గ ఇన్చార్జ్ సరితా తిరుపతయ్య.

అనంతరం గద్వాల నుంచి రోడ్డు మార్గాన ధరూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు బయలుదేరి వెళ్లారు.

## ఏజ్ బార్ వ్యక్తితో పెళ్లి అడ్డం తిరిగిన పెళ్లికుమార్తె



**అన్నవరం:**అన్నవరం ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలో వివాహ వేడుకను భక్తులు అడ్డుకున్నారు. నేటి ఉదయం ఒక వివాహమండపంలోని పెళ్లి పీటల మీద కూర్చున్న పెళ్లికూతురు ఏడుస్తుండడంతో భక్తులు, భద్రతా సిబ్బంది జోక్యం చేసుకున్నారు. ఏం జరిగిందని ఆరా తీయగా.. తనకన్నా రెట్టింపు వయసున్న వ్యక్తితో బలవంతంగా పెళ్లిచేస్తున్నారని ఆ యువతి వాపోయింది. తన వయసు 22 సంవత్సరాలు కాగా, వరుడి వయసు 42 ఏళ్లు అని చెప్పింది.దీంతో భక్తులు వివాహాన్ని నిలిపివేసి, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. వధూవరులతో పాటు వారి కుటుంబ సభ్యులను స్టేషన్ కు తరలించి విచారించారు.. అంత పెద్ద వయస్సు ఉన్న వ్యక్తితో తాను వివాహం చేసుకోనని పెళ్లికుమార్తె తెగేసి చెప్పింది.. పెళ్లి చేసుకోకుండా ఇలాగైన ఉంటానని,ఈ పెళ్లి మాత్రం వద్దని తేల్చేసింది.

## డెడ్లీ రెయిన్ ఒక్క వాన దెబ్బకు హైదరాబాద్ బ్లాక్ అవుట్



**హైదరాబాద్:** అకాల వర్షానికి హైదరాబాద్.. అతలాకు తలమైంది. అల్లకల్లోలానికి గురైంది. ఏకబిగిన కుండపోతగా కురిసిన అతి భారీ వర్షం దెబ్బకు చివురుటాకులా వణిక ిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు నివాసాల్లో వర్షపునీరు చేరింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటం వల్ల జనం అంధకారంలో గడిపారు.మహారాష్ట్ర నుండి మన్నార్ గల్ఫ్ వరకు మరాత్వాడ, కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా సముద్ర మట్టానికి కిలో మీటర్ ఎత్తులో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ఏర్పడింది. దీని ప్రభావంతో ఈ బెల్ట్‌లో తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురుస్తోన్నాయి. వర్ష తీవ్రత నేడు కూడా ఉంటుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది.ఈ ద్రోణీ ప్రభావంతో దాదాపు రెండు గంటలపాటు హైదరాబాద్‌లో భారీ వర్షం దంచికొట్టింది. ఈదురు గాలులు వీచాయి. వర్షం ధాటికి నగర రోడ్లన్నీ చెరువులను తలపించాయి. వరద నీరు రోడ్లపై పోటెత్తింది. ప్రవాహాన్ని తలపించింది. ఫలితంగా పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వాహనదారులు గంటల కొద్దీ పడిగాపులు పడాల్సొచ్చింది.టోలీచౌకి, షేక్‌పేట్, రాయదుర్గం, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, నానల్ నగర్, లంగర్ హౌజ్, గోల్కొండ, పాతబస్తీ, మాసబ్ ట్యాంక్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, రాజ్‌భవన్ రోడ్, లక్డీకాపూల్, పంజాగుట్ట, సోమాజిగూడ, ప్రకాష్ నగర్, మెట్టుగూడ, ఉప్పల్, సికింద్రాబాద్, రాణిగంజ్, నాంపల్లి, కోటి, అబిడ్స్, మొజాంజాహీ మార్కెట్, అఫ్జల్ గంజ్ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి.శుక్రవారం రాత్రి 10 గంటల సమయానికి నగరంలోని వివిధ ప్రాంతాల్లో 60కి పైగా చెట్లు నేలకూలాయి. ఈ మేరకు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. విద్యుత్ సిబ్బంది, పోలీసులు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సహాయంతో హైడ్రా చెట్లను తొలగించే పనులను చేపట్టింది.నల్లకుంట, సరూర్‌నగర్, విజయనగర్ కాలనీ, దారుస్సలాం, హైకోర్టు, బీఎన్ రెడ్డి నగర్, ఫలక్‌నుమా, సుల్తాన్ బజార్, కాచిగూడ, సింధి కాలనీ, మెథడిస్ట్ కాలనీ వంటి ప్రాంతాల్లో చెట్లు నేలకూలినట్లు హైడ్రా వెల్లడించింది. అబిడ్స్‌లో ఓ భారీ క్రేన్ సైతం విరిగి పడటం వర్షాలు, ఈదురు గాలులు తీవ్రతకు అద్దం పట్టింది.మేడ్చల్-మల్కాజ్‌గిరి, వికారాబాద్, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో కూడా తేలికపాటి వర్షాలు కురిశాయి. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది.

## పాకిస్థానీ చేతిలో ఇద్దరు తెలంగాణ వాసుల హత్య



**దుబాయ్ :** దుబాయ్‌లో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ వాసుల మృత దేహాలను త్వరగా భారత్‌కు తరలించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. దుబాయ్‌లోని ఇండియన్ కాన్సులేట్‌కు, ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. మృతుల కుటుంబసభ్యులకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్‌తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్‌ల శవ పేటికల రవాణాకు ప్రభుత్వం ఉచిత అంబులెన్స్‌లు ఏర్పాటు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నారై అడ్వయిజరీ కమిటీ, అంబాసిడర్ డా. బీఎం వినోద్ కుమార్, ఐఎఫ్ఎస్ (రిటైర్డ్) వెల్లడించారు.బతుకుదెరువు కోసం దుబాయ్‌కి వెళ్లిన స్వర్గం శ్రీనివాస్, అష్టపు ప్రేమ్ సాగర్‌లను పాకిస్థాన్ దేశానికి చెందిన యువకులు దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళితే.. దుబాయ్‌లోని ఓ బేకరీలో పాక్ యువకులతో కలిసి వీరు పనిచేస్తున్నారు. శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ ల మృతితో వారి వారి కుటుంబాలతోపాటు గ్రామాల్లో విషాద ఛాయలు అలుము కున్నాయి. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ మృత దేహాలు స్వగ్రామాలకు తీసుకొచ్చేందుకు సహకరించాలంటూ కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. మరోవైపు, ప్రేమ్ సాగర్ కుటుంబసభ్యులను కేంద్రమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. బాధితుల కుటుంబాలకు అండగా చెప్పారు.

## తాజా పరిణామాల వేళ టీటీడీ ఛైర్మన్ నిర్ణయం



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వ దర్శానానికి 24 గంటల సమయం పడుతోంది. వారాంతంతో పాటుగా వరుస సెలవులతో రద్దీ పెరిగింది. అటు టీటీడీ గోశాల కేంద్రం గా కొద్ది రోజులుగా రాజకీయ రభస సాగుతోంది. ఆవుల మరణం పైన రాజకీయ సవాళ్లు - ప్రతి సవా ళ్లు చోటు చేసుకున్నాయి. మాజీ రాజ్యసభ సభ్యుడు సుబ్రమణ్య స్వామి సైతం తీవ్రంగా ఈ అంశం పైన స్పందించారు. దీంతో, ఇప్పుడు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.వివాదాల వేళటీటీడీ నిర్వహించే గో శాలలో ఆవుల మరణాల పైన వైసీపీ నేత భూమన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఇందులో నిజాలు లేవని టీటీడీ ఛైర్మన్ తో సహా.. కూటమి నేతలు చెబుతూ వచ్చారు. రెండు రోజుల క్రితం భూమన - టీడీపీ నేతల మధ్య ఇదే అంశం పైన తిరుపతి కేంద్రంగా సవాళ్లు చోటు చేసుకున్నాయి. ఇక, ఈ ఘటన పైన స్పందించిన సుప్రీంకోర్టు న్యాయవాది సుబ్రమణ్యస్వామి టీటీడీ ఇచ్చిన ఖండన పైన కీలక వ్యాఖ్యలు చేసారు. గతంలో టీటీడీలో శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ సుబ్రమణ్య స్వామి సుప్రీంకు వెళ్లారు. ఇక, సుబ్రమణ్య స్వామి వ్యాఖ్యల పైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసారు.వైసీపీ హయాంలో గోవుల గడ్డిని ఆరోపించారు.

## అన్యమత ఉద్యోగులకు టీటీడీ షాక్



**తిరుమల:** ఏపీలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు (టీటీడీ బోర్డు) పరిధిలో అన్యమతస్తులు పనిచేయకుండా తొలగిస్తామని గతంలో సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన అమల్లోకి వచ్చింది. ఈ మేరకు టీటీటీ పరిధిలో ఉన్న సంస్థల్లో పనిచేస్తున్న అన్యమతస్తుల్ని తొలగించే ప్రక్రియను టీడీడీ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇవాళ ఓ విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగిని బదిలీ చేస్తూ టీటీడీ ఉత్తర్వులు ఇచ్చింది.తిరుమల వెంకన్నకు ఉన్న పవిత్రతను దృష్టిలో ఉంచుకుని టీడీడీ పరిధిలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని గతంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీంతో టీటీడీ ఆ మేరకు తమ పరిధిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల్ని బదిలీలు చేసే ప్రక్రియ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇవాళ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న జి.అసుంతను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## వాల్ రైటింగ్ లపై మున్సిపల్ సిబ్బంది సున్నంబి ఆర్ ఎస్ ఆగ్రహం




**మంచిర్యాల :** భారత రాష్ట్ర సమితి ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించి వేసిన వాల్ రైటింగ్ లపై మున్సిపల్ సిబ్బంది సున్నం వేయడంపై చెన్నూర్ మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం నిరసనకు దిగారు. వాల్ రైటింగ్ లపై సున్నం వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.బాల్క సుమన్ ఖండనబిఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకి పెరుతున్న ఆదరణ చూడలేక ఇలా తమ వాల్ రైటింగ్స్ పై సున్నాలు వేస్తున్నారని మండిపడ్డారు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్.. ఇటువంటి చర్యలు మానకుంటే ప్రజలు తగిన విధంగా బుద్దిచెబుతారన్నారు.. ఇది ఇలా ఉంటే బిఆర్ఎస్ పార్టీ సైతం ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది..

## తమ భాగస్వాములతో ప్రైవేట్‌గా గడిపేందుకు స్పెషల్ రూమ్స్

**ఇటలీ:** ప్రేమకు హద్దుల్లేవు.. జైలు గోడలు కూడా ప్రేమకు అడ్డురావు.. ఈ మాటలకు సరిగ్గా సరిపోయే విధంగా ఇటలీలో ఖైదీల కోసం సరికొత్త శకం మొదలైంది. ఇకపై తమ జీవిత భాగస్వాములతో గోప్యంగా కలుసుకునే అవకాశం వారికి లభించనుంది. ఈ మార్పు ఇటలీతో పాటు ప్రపంచంలోని పలు దేశాల జైళ్లలో సరికొత్త చర్చకు దారి తీసింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఇటలీలోని జైలు అధికారులు ఖైదీల కోసం ప్రత్యేకంగా ఏకాంత గదులను సిద్ధం చేశారు. అవును చదువుతున్నది నిజమే. తమ భార్యలు లేదా ప్రియురాళ్లతో ఏకాంతంగా సమయం గడిపేందుకు వీలుగా అక్కడి జైలు అధికారులు స్పెషల్ రూమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఖైదీలకు తమ భాగస్వాములతో వ్యక్తిగతంగా కలుసుకునే హక్కు ఉందని గతేడాది అక్కడి ఉన్నత న్యాయ స్థానం తీర్పు ఇవ్వడంతో ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు.మధ్య ఇటలీలోని ఉంబ్రియా ప్రాంతంలో ఉన్న ఒక జైలులో సరికొత్త సదుపాయం ఈ శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఈ విషయం తెలిసిన ఖైదీల హక్కుల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ గదులను ఉపయోగించే ఖైదీల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి



భంగం కలగకుండా చూడాలని వారు కోరుతున్నారు. ఖైదీలకు తమ జీవిత భాగస్వాములు లేదా ఎక్కువ కాలం సహజీవనం చేస్తున్న వారిని ఎలాంటి ఆటంకాలు లేకుండా ములాఖత్ సమయంలో కలుసుకునే హక్కు ఉందని, ఆ సమయంలో జైలు సిబ్బంది కూడా అక్కడికి రాకూడదని ఇటలీ రాజ్యాంగ న్యాయస్థానం గతేడాది తీర్పు ఇచ్చింది. ఈ తీర్పునకు అనుగుణంగానే జైలు అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. నిజానికి ఇలాంటి సౌకర్యం యూరప్‌లోని అనేక దేశాల్లో ఎప్పటి నుంచో ఉంది. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్‌లోని కొన్ని జైళ్లలో ఖైదీల కోసం ప్రత్యేకంగా ఏకాంత గదులు అందుబాటులో ఉన్నాయి.యూరప్ లోనే అత్యధిక ఖైదీలు ఉన్న దేశాలలో ఇటలీ కూడా ఒకటి. అధికారిక లెక్కల ప్రకారం ఇక్కడ 62వేల మందికి పైగా ఖైదీలు వివిధ నేరాలకు గాను శిక్షలను అనుభవిస్తున్నారు. జైళ్ల సామర్థ్యం కంటే ఈ సంఖ్య దాదాపు 21 శాతం ఎక్కువ. అంతేకాదు, గత కొంతకాలంగా ఇటలీ జైళ్లలో ఖైదీల ఆత్మహత్యలు కూడా భారీగా పెరుగుతున్నాయి. మానసిక ఒత్తిడితో చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడ ుతు న్నారని నివేదికలు చెబుతున్నాయి. ఈ పరిస్థితులను చక్కది ద్దేందుకు అధికారులు ఇది వరకే అనేక చర్యలు తీసుకున్నారు. ఖైదీలు తమ కుటుంబ సభ్యులతో ఎక్కువసార్లు ఫోన్‌లో మాటా ్లడేందుకు కూడా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఇప్పుడు తాజాగా తమ భాగస్వాములతో ఏకాంతంగా కలుసుకునేందుకు అనుమతిస్తున్నారు. ఈ నిర్ణయం ఖైదీల మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## బిగ్ బాస్ ఎవరు విజయసాయికి తెలియదంట



**అమరావతి:** "లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ ఎవరో తెలియదు.. బిగ్ బాస్ కోసం మీడియా చెబితే నాకు తెలుసుకోవాలని ఉంది. అంతేకాదు లిక్కర్ స్కాంలో వేల కోట్ల రూపాయలు ఎవరికి అందాయో కూడా తెలియదు" అంటూ వైసీపీ మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాం శమవుతున్నాయి. లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అంటూ గతంలో చెప్పిన విజయసాయి.. తనను పోలీసులు అడిగితే మరిన్ని వివరాలు చెబుతానంటూ గతంలో ప్రకటించారు. అయితే శుక్రవారం జరిగిన విచారణలో పలు కీలక అంశాలను ఆయన దాట వేశారంటూ సిట్ పోలీసులు చెబుతున్నారు. విజయసాయిరెడ్డి వివరణలపై సంతృప్తి చెందని సిట్ అధికారులు ఆయనను మరోసారి విచారించే అవకాశం ఉందంటున్నారు.లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ పై అడిగిన ప్రశ్నకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి దాటవేసినట్లు చెబుతున్నారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడినప్పుడు కూడా తనకు బిగ్ బాస్ ఎవరో తెలియదంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించారు. అంతేకాకుండా బిగ్ బాస్ ఎవరో చెబితే తాను తెలుసుకుంటానని విజయసాయిరెడ్డి చెప్పడం కూడా చర్చకు దారితీస్తోంది. వైసీపీ హయాంలో పెద్దల ప్రమేయం లేకుండా రాజ్ కసిరెడ్డి ఒక్కరే మద్యం స్కాం నెట్ వర్కును నడిపించారా? అన్న ప్రశ్నకు విజయసాయిరెడ్డి పై విధంగా స్పందించారు. రాజ్ కసిరెడ్డి వెనుక ఎవరున్నారో తనకు తెలియదని, తెలిస్తే సంతోషిస్తానన్నారు.దీంతో లిక్కర్ స్కాంలో ఎవరినో కాపాడటానికి విజయసాయి ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ వర్గాలు అనుమానిస్తున్నాయి. స్కాం మొత్తం రాజ్ కసిరెడ్డి మెడకు చుట్టి మిగిలిన వారిని సురక్షితంగా బయట పడేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారా? అని సిట్ అధికారులు సందేహిస్తున్నారు. దీంతో విజయసాయిరెడ్డిని మరో ప్రశ్నించాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. స్కాం వెనుక మాస్టర్ మైండ్ రాజ్ కసిరెడ్డి అంటున్న విజయసాయిరెడ్డి.. ఆయన అనుచరులు పాత్రను, వారి పేర్లను ముద్దు పేర్లతో సహా వెల్లడించడం విశేషంగా చెబుతున్నారు.

ఇదే సమయంలో బిగ్ బాస్ తెలియదనడంతోపాటు ఎంపీలు వైఎస్ అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి పాత్ర లేదని చెప్పుకురావడంపై విజయసాయిరెడ్డి తీరును సిట్ వర్గాలు అనుమానిస్తున్నట్లు చెబుతున్నారు. ఒకవైపు వైసీపీ నేతలను వెనకేసుకువస్తున్న విజయసాయిరెడ్డి ఆ పార్టీలోని కొందరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు.

## విశాఖలో వైసీపీ పరాజయం సంపూర్ణం

**అమరావతి:** వైసీపీకి ఇపుడు ఉన్న ఆ ఏకైక అధికారం కూడా చేజారిపోయింది. టీడీపీ కూటమి పకడ్బందీగా వేసిన ఎత్తులతో వ్యూహాలతో వైసీపీ చిక్కుకుని చిత్తు అయింది జీవీఎంసీలో వైసీపీ మేయర్ సీటుని కోల్పోవడం స్వయంకృతం అని అంటున్నారు. నాయకులు అంతా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించారు.పార్టీకి బాధ్యులుగా ఉన్న వారు సైతం కూటమి దూకుడుని అడ్డుకోలేపోయారు. దిగ్గజ నేతలు సీనియర్లు ఉన్నా కూడా సీరియస్ గా అవిశ్వాసాన్ని తీసుకోలేదని అంటున్నారు. అందువల్లనే 74 మంది కార్పోరేటర్లను టీడీపీ కూటమి సంపాదించగలిగింది అని అంటున్నారు.ఇక 2021 ఎన్నికలలో వైసీపీ మొత్తం 98 మంది కార్పోరేటర్లకు గానూ 58 మందిని గెలిపించుకుని స్పష్టమైన ఆధిక్యతను సాధించింది. మరో ముగ్గురు ఇండిపెండ్ల మద్దతుతో కలుపుకుని వైసీపీ బలం 61 మందికి చేరింది. అయితే ఆ బలాన్ని ఇపుడు సగానికి సగం కోల్పోయినట్లుగా అవిశ్వాసానికి అనుకూలంగా పడిన ఓట్లు



చెబుతున్నాయి.

టీడీపీ నుంచి 2021లో 30 మంది గెలిస్తే ఒక కార్పోరేటర్ కరోనాతో చనిపోయారు. దానికి ఉప ఎన్నిక జరిగితే ఆ సీటుని వైసీపీ గెలుచుకుంది. అలా 29 మంది టీడీపీకి ఉంటే జనసేనకు 3, బీజేపీకి 1 ఉన్నారు. అంటే నిఖార్సుగా 33 మంది మాత్రమే కూటమికి జీవీఎంసీలో ఉన్న బలం అన్న మాట. మేయర్ మీద అవిశ్వాసం అంటే మూడింట రెండు వంతుల కార్పోరేటర్ల మద్దతు ఉండాలి. అంటే 74 మంది అన్న మాట.ఇంతకు ఇంత మంది కార్పోరేటర్లను కూడగట్టడం అంటే కూటమికి చాలా కష్టమైన టాస్క్ గానే ఉంది. కానీ వైసీపీ ఉదాశీనత నిర్లక్ష్యం కారణంగా ఒక్కొక్కరు కూటమి వైపుగా జారిపోతూ వచ్చారు. ఇంత జరిగినా అఖరి నిముషం దాకా కూటమికి గెలుపు నమ్మకం లేదు. ఎందుకంటే ఆ నంబర్ కాస్తా 72 దగ్గరే ఆగిపోయింది చివరిలో మరో ఇద్దరిని తీసుకుని కూటమి గెలుపు సాధించింది.అలా కూటమి ఎంతో వ్యూహంతో వ్యవహరిస్తే ముందే అన్ని అస్త్రాలను వదిలేసి వైసీపీ చతికిలపడి పోయింది. సీనియర్ నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ గా ఉన్న కురసాల కన్నబాబు కానీ వైసీపీ ఓటమిని అడ్డుకోలేకపోయారు. నిజంగా వైసీపీలో ఉన్న కీలక నేతలు తలచుకుంటే అంటున్నారు.

## విశాఖ పీఠంపై పీలా కూటమి మేయర్ అభ్యర్థి ఫిక్స్



**విశాఖ :** రాష్ట్రం అతి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ ఖాతాలోకి చేరింది. వైసీపీకి చెందిన మేయర్ హరి వెంకట కుమారిపై కూటమి పార్టీలు ప్రతిపాదించిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో మేయర్ హరివెంకట కుమారి తన పదవి నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కొత్త మేయర్ గా టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఎన్నిక లాంఛనమే అంటున్నారు. ఆయన పేరును అధికారికంగా ప్రకటించడమే మిగిలివుందని టాక్ వినిపిస్తోంది.విశాఖ మేయర్ గా 2021లో జరిగిన ఎన్నికల్లో హరి వెంకట కుమారి ఎన్నికయ్యారు. సుమారు నాలుగేళ్ల పాటు పదవిలో కొనసాగారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేయర్ హరివెంకట కుమారి పదవికి ప్రమాదం ఏర్పడింది. వైసీపీకి చెందిన దాదాపు 20 కార్పొరేటర్లు కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీల్లో చేరిపోయారు. దీంతో కూటమి బలం 58కి పెరిగింది. ఫలితంగా మేయర్ పై అవిశ్వాసం ప్రవేశపె ట్టారు.వైసీపీ బలం 30కి పడిపోవడంతో శనివారం అవిశ్వాసంపై చర్చ కోసం జరిగిన ప్రత్యేక సమావేశాన్ని ఆ పార్టీ కార్పొరేటర్లు బహిష్కరించారు. అదేసమయంలో సమావేశానికి హాజరైన టీడీపీ కూటమి కార్పొరేటర్లతోపాటు ఎక్స్ అఫీషియో సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిపి 74 మంది సభ్యులు మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి మద్దతుగా ఓటేశారు. దీంతో మేయర్ హరివెంకట కుమారి తన పదవిని కోల్పోయారు. ఇక ఆమె స్థానంలో కొత్తవారి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావాల్సివుంది.జీవీఎంసీ మేయర్ పదవీ కాలం ఇంకో పది నెలలు మాత్రమే ఉంది. వచ్చే ఏడాది మార్చిలో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పది నెలల కాలానికి మేయర్ ఎవరు అవుతారన్నది ఆసక్తి రేపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిపి మేయర్ అభ్యర్థిని నిర్ణయిస్తారని సమావేశానంతరం కూటమి ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ ప్రకటించారు. అయితే మేయర్ అభ్యర్థిని ఇప్పటికే నిర్ణయించారని, అధికారికంగా ప్రకటించడమే పెండింగులో ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.విశాఖ కొత్త మేయర్ గా అనకాపల్లికి చెందిన టీడీపీ నేత, ప్రస్తుత ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. 2021లో జరిగిన ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిగా ఆయన పేరునే టీడీపీ ప్రకటించింది. ఇప్పుడు కూడా కార్పొరేటర్ల క్యాంపు రాజకీయంతోపాటు వైసీపీ కార్పొరేటర్లను పార్టీలో చేర్చుకోవడం వరకు అన్నీ పీలా శ్రీనివాసరావు పర్యవేక్షి ంచారని అంటున్నారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిం ద సత్యనారాయణ సోదరుడైన శ్రీనివాసరావుకి బలమైన సా మాజిక నేపథ్యం కూడా కలిసివస్తుందని అంటున్నారు. అదే వి ధంగా జనసేన ఎమ్మెల్యే కొణతాల రామక్రిష్ణకు బంధుత్వం ఉంది. ఇది కూడా ఆయన పరుస్తుందంటున్నారు.

## స్మితా వర్సెస్ పోలీసులు.. పెరుగుతున్న వివాదం

**గచ్చిబౌలి :** ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్.. వివాదాలకు కేంద్రంగా మారుతున్నారన్న చర్చ కొన్నాళ్లుగా ఉంది. దివ్యాంగులకు ఐఏఎస్, ఐపీఎస్ వంటి అఖిల భారత స్థాయి ఉద్యోగాలు అవసరమా? అంటూ.. కొన్నాళ్ల కిందట.. ప్రత్యేక వివాదంలో వేలు పెట్టిన స్మితా సబర్వాల్.. నెటిజన్ల నుంచి ఘాటుగా తిట్టించుకున్నారు. ఒకరిద్దరు.. దివ్యాంగుల ఫోరమ్‌లో కేసు వేసేందుకు రెడీ అయ్యారు. ఆ వివాదం కొందరు అధికారుల జోక్యంతో ఆగిపోయింది.తాజాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంపై స్మితా సబర్వాల్ చేసిన రీట్వీట్ తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఒకవైపు సర్కారు.. సామాజిక వేత్తలు, రాజకీయనాయకులకు మధ్య ఈ వ్యవహారం వివాదంగా మారి కోర్టుల వరకు వెళ్లింది. ఇలాంటి సమయంలో ఎవరో చేసిన ట్వీట్‌ను ఈమె రీట్వీట్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరుకుతున్న సమయంలో కొన్ని వన్యప్రాణులు.. జేసీబీకి ఎదురుగా నిలబడి ఉన్నట్టుగా ఆఫొటో ఉంది.తమను కాపాడాలని.. తమ ప్రాణాలను తీయొద్దని.. జేసీబీ డ్రైవర్‌ను వన్యప్రాణులు వేడుకున్నట్టుగా ఉన్న ఈఫొటో మార్ఫింగ్ చేశారు. దీనిని తెలిసో తెలియకో.. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. దీనిని



సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ప్రభుత్వ అధికారి అయి ఉండి.. ఇలాంటి వాటిని రీట్వీట్ చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే పోలీసులు ఆమెకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు. తాజాగాశనివారం ఆమె విచారణకు కూడా హాజరయ్యారు.అనంతరం.. ఆమె చేసిన వ్యాఖ్యలు మరో వివాదానికి దారి తీశాయి.నేను చేసి రీట్వీట్‌ను మరో 2 వేల మంది వరకు రీట్వీట్ చేశారు. మరి వారిని కూడా విచారిస్తున్నారా? లేక నన్నే టార్గెట్ చేశారా? టార్గెట్ చేసుకున్న వారినే పిలుస్తున్నారా? చట్టం అందరికీ సమానమా? లేక కొందరికే సమా నమా? అని నిలదీసినట్టు వ్యాఖ్యానించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## బారువా తీరంలో తాబేళ్ల పండుగ

### కేంద్ర మంత్రి రామ్మోహన్ చేతుల మీదుగా ప్రారంభం



**సోంపేట శ్రీకాకుళం జిల్లా** :సర్దార్ గౌతు లచ్చన స్ఫూర్తితో బారువా బీచ్‌ను ప్రత్యేక చర్యలతో మరో గోవా తరహాలో టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలోని సుందర బారువ సాగర తీరంలో మే 2, 3 తేదీల నుంచి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బారువా తీరం ఒక అద్భుత వేడుకకు వేదిక కానుందని, ఇది రెండో గోవా రీతిలో తలపించేట్టుగా అన్ని రకాల హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. స్థానికుల సహకారంతో ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్ది, అన్ని రాష్ట్రాల ప్రజలకు గొప్ప పర్యాటక కేంద్రంగా బారువ సముద్రతీరాన్ని తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్లాస్టిక్ రహితంగా చేస్తే మరింత అభివృద్ధి..స్థానిక ప్రజలు ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్దినప్పుడే ఈ ప్రాంతానికి సీఎం చంద్రబాబుని తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి రామ్మోహన్ అన్నారు. ఉదయం ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టి ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ కార్యకర్తలకు ప్రత్యేక అనుభూతిని పరిచయం చేశారు.

## కర్నూలు క్యాన్సర్ ఆస్పత్రిలో అత్యాధునిక సేవలు

### మంత్రి సత్యకుమార్



**కర్నూలు** : రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా కర్నూల్ క్యాన్సర్ హాస్పిటల్ లో అత్యాధునిక సేవలు ప్రజలకు అందుబాటులో తెచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. శనివారం కర్నూలు జిజిహెచ్ లో రూ.120కోట్లతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ హాస్పిటల్ ను ఆయన పరిశీలించారు. హాస్పిటల్ తో పాటు అందులో రూ.20కోట్లతో ఏర్పాటు చేసిన పరికరాలు, వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలులో రూ.120కోట్లతో స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో అత్యధికంగా దాదాపు రెండు ఎకరాల్లో ఈ ఆసుపత్రి నిర్మించామని, ఏ ప్రభుత్వ ఆసుపత్రి లేని విధంగా కాన్సర్ ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20కోట్ల విలువైన యంత్రాంగాలను ఇందులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.10కోట్ల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశామన్నారు.ప్రపంచంలో అత్యంత సేవలను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్లిష్టమైన సర్జరీలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈసంవత్సరంలో రోజూ మార్పులు తీసుకొచ్చిన సిబ్బందిని మంత్రి అభినందించారు. అధునాతనమైన టెక్నాలజీతో సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 40శాతం ప్రభుత్వ డాక్టర్ల కొరత ఉందన్నారు.

## వైసిపి చేజారిన విశాఖ మేయర్ పీఠం కూటమి ఘన విజయం



**విశాఖపట్నం:**విశాఖపట్నం వైజాగ్ మేయర్ పై కూటమి ప్రవేశ పెట్టిన అవిశ్వాసం తీర్మానం లో కూటమి విజయం సాధించింది.. మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇవ్వడంతో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కూటమికి చెందిన 74 మంది సభ్యులు హాజరయ్యారు.. వైసిపి సభ్యులు ఈ సమావేశాన్ని బహిష్కరించారు. కాగా అవిశ్వాస తీర్మానం గెలవాలంటే 74 మంది సభ్యులు అవసరం కాగా, ఆ బలం కూటమికి ఉండటంతో ఈ తీర్మానంలో కూటమి విజయం సాధించింది.. దీంతో ప్రస్తుతం మేయర్ హరివెంకటకుమారి పదవిని పొగొట్టుకున్నారు..అవిశ్వాస పరీక్ష ఇలా జరిగింది.అవిశ్వాస తీర్మాన పరీక్షకు విశాఖ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. విశాఖ ఇన్‌ఛార్జి కమిషనర్, కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలోకి ఇతరులను అనుమతించలేదు. కార్పొరేటర్లు హాల్‌లోకి రాగానే ఫోన్లు ఫ్లైట్ మోడ్‌లో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 11 గంటలకు హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. విశ్వాస పరీక్షకు ఏర్పాట్లను ముందు నుంచీ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి హరేంధిరప్రసాద్ దగ్గరుండి పర్యవేక్షించారు.

## మా వోళ్లు ఓటేయరు బీఆర్ ఎస్ సంచలన ప్రకటన

**హైదరాబాద్** :హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఎవరూ కూడా.. ఎన్నికల ప్రక్రియలో పాల్గొన బోరని తెలిపింది. ఈ మేరకు పార్టీ తరఫున ఓటింగుకు ముందు రోజు విప్ జారీ చేయనున్నట్టు వివరించిం ది. దీంతో తాము ఎమ్మెల్సీ ఎన్నికల్లో తటస్థంగా ఉన్నట్టని ప్రకటించింది. ఈ మేరకు తాజాగా.. ఈ నెల 23న ఒకే ఒక్క ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ దూరంగా ఉంది. బీజేపీ, ఎంఐఎంలు మాత్రమే పోటీ పడుతున్నాయి. ఈ విషయంపైనా బీఆర్ ఎస్ క్లారిటీ ఇచ్చింది. తమకు చాలినంత బలం లేనందుకే.. పోటీకి దూరంగా ఉన్నామని స్పష్టం చేసింది. అదేసమయంలో వేరే పార్టీకి మద్దతు ఇవ్వబోమని.. అందుకే ఓటింగుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నామని ప్రకటిం చింది. దీంతో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎంల సభ్యులు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొననున్నారు.ఇదిలావుంటే.. ఎంఐఎంతో పోల్చుకుంటే.. బీజేపీకి సభ్యుల కొరత ఉంది. ఎంఐఎంకు 49 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అదేవిధంగా హైదరాబాద్ ఎంపీ కూడా ఎక్స్ అఫిషియో సభ్యుడిగా పోలింగ్‌లో పాల్గొనే అవకా శం ఉంది. మొత్తంగా ఈ సీటు విషయంలో బీజేపీ చేస్తున్న పోరాటం కేవలం నామమాత్రంగానే మిగిలి పోనుంది. మరోవైపు.. ముందుగానే కాంగ్రెస్‌కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం సహకరించిం ది. ఈ క్రమంలో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ కార్పొరేటర్లు.. ఎంఐఎంకు అనుకూలంగా ఓటేసే అవకాశం ఉంది. ఫలితంగా ఎంఐఎం విజయం తథ్యమని అంటున్నారు.

## ఉక్రెయిన్ లో భారత ఫార్మా సంస్థపై క్షిపణి దాడి



**రష్యా** :షెడ్యూల్ ఖరారైతే సరిగ్గా నెల రోజుల్లో భారత ప్రధాని మోదీ రష్యాలో పర్యటించనున్నారు. ఆ దేశ విక్టరీ డే పరేడ్ కు హాజరవనున్నారు. సహజంగా మోదీ ఏ దేశానికి వెళ్లినా భారత సంతతి ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతుంటారు. కాగా, రష్యా మూడేళ్ల రెండు నెలలుగా ఉక్రెయిన్ పై యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ దేశ మౌలిక వసతులను కూడా ధ్వంసం చేస్తోంది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ ను కూడా వదలడం లేదు.తాజాగా కీవ్ లోని భారత ఫార్మా సంస్థ గోదాంపై క్షిపణి దాడి జరిగింది. ఇది ఎవరు చేశారనేది మాత్రం బయటపడడం లేదు. ఉక్రెయిన్ ఏమో రష్యా పనే అని ఆరోపిస్తోంది. రష్యన్ రాయబార కార్యాలయం మాత్రం.. ఉక్రెయిన్ వైమానిక దళం చేసిందని చెబుతోంది.

# ఏఐ దెబ్బ వ్యవసాయ భూములే నిజమైన ఆస్తి



**హైదరాబాద్** :ప్రస్తుతం ఏఐ వేగంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తోంది. దీంతో అనేక రంగాల్లో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. ఎన్ని ఏఐలు వచ్చినా దెబ్బతినని ఒకే ఒక్క రంగం వ్యవసాయ రంగం. ఏఐ మన ఉద్యోగాలను మింగేసినా, ప్రతి ఒక్కరికీ తిండి కావాల్సిందే కదా. వ్యవసాయం చేసే వాళ్లకు త్వరలోనే బాగా డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) అనేక రంగాల్లో దూసుకుపోతున్న తీరు చూస్తే, ఇక ఉద్యోగాల సంగతి అంతే అని చాలా మంది అనుకుంటున్నారు.కానీ చాలా మంది దీనిని మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదు. ఏం కాదు.. అంత సీన్ ఏం ఉండదు లే అని లైట్ తీసుకుంటున్నారు. ఆందోళన చెందుతున్న వాళ్లంతా పిరికి వాళ్లని కొట్టి పారేస్తున్నారు.కానీ వాస్తవం మాత్రం చాలా సీరియస్ గా ఉంది. ఇవాళ చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బాగా సంపాదించే వాళ్లు కోట్లు పెట్టి లగ్జరీ విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీల్లో భారీగా పెట్టుబడుతు పెడుతున్నారు. కానీ ఏఐ బాగా పెరిగిపోతే ఇవన్నీ వేస్ట్ పెట్టుబడులుగా మారే ప్రమాదం ఉంది. చాలా మందికి ఉద్యోగాలు ఊడిపోతే అంతంత అద్దెలు కట్టడానికి లేదా ఆ ఇళ్లు కొనడానికి ఎవరూ ముందుకు రాకపోవచ్చు.ఏఐ చాలా ఉద్యోగాలను తీసుకున్నా ఎప్పటికీ విలువ తగ్గనిది ఒక్కటే.. అదే వ్యవసాయం. ప్రతి మనిషికీ తిండి ఎప్పుడూ ముఖ్యమే కదా. కానీ బాధాకరమైన విషయం ఏంటంటే..చివరికి ఏఐ చాలా పరిశ్రమలను ఆక్రమించినా బతికేది వ్యవసాయ రంగం మీదనే. అందుకే ఇప్పుడు చాలా మంది ఎకనామిస్టులు లగ్జరీ ఇళ్లకు బదులు మంచి భూమిలో లేదా ఫామ్‌హౌస్‌లలో పెట్టుబడి పెట్టాలని సలహా ఇస్తున్నారు. రేపు ఉద్యోగాలు ఊడిపోతే మనంతట మనమే పండించుకుని బతకగలిగితే అదే పెద్ద ఆస్తి అవుతుంది.ఆహారానికి ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. ఒకవేళ అందరికీ ఉద్యోగాలు పోతే, కనీసం తిండి పెట్టడానికి అయినా గవర్నమెంట్లు కదలాల్సి ఉంటుంది. అందుకే వ్యవసాయ భూమి కొనడం చాలా తెలివైన పని. రాబోయే రోజుల్లో ఈ భూముల ధర గేటెడ్ విల్లాల కంటే కూడా భారీగా పెరిగిపోవచ్చు. వ్యవసాయం ఒక్కటే అందరినీ నిలబెట్టే బిజినెస్ కావచ్చు. అందుకే ఈ తరంలోని వాళ్లు వీలైనంత ఎక్కువ వ్యవసాయంలో పెట్టుబడి పెడితే, ఏఐ రాజ్యం వచ్చినా మన పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి అదే అవుతుంది.

# తణుకు.. పొలిటికల్ వణుకు



**గోదావరి:**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు నియోజకవర్గంలో రాజకీయ రచ్చ చోటు చేసుకుంది. గత నాలుగు రోజులుగా ఇక్కడ పాలిటిక్స్ హెటెక్కినా.. ఇప్పుడు మాత్రం మరింత పెరిగింది. ఒకరకంగా చెప్పాలంటే కాక రేపుతోంది. అధికార టీడీపీ వర్సెస్ ప్రతిపక్ష వైసీపీ నాయకుల మధ్య దుమ్మురేపేలా మాటల యుద్ధం సాగుతోంది. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఉద్దేశించి.. టీడీపీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరుషంగానే వ్యాఖ్యానించారు. హెచ్చరించారు. నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.దీంతో ఇరు పక్షాల రాజకీయ యుద్ధం పీక్ స్టేజ్‌కు చేరింది. కొన్నాళ్ల కిందట.. కారుమూరి మీడియాతో మాట్లాడుతూ.. నియోజక వర్గంలో ప్రజలకు ఎవరూ అందుబాటులో ఉండడం లేదని అధికార పార్టీ నాయకులను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో దూషించారు. అప్పట్లోనే కారుమూరిపై టీడీపీ నాయకులు ఫైరయ్యారు. దీనికి ముందు తణుకు వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కారుమూరి రెచ్చిపోయారు. ఎందుకూ పనికిరాని ఒక వ్యక్తి ఇక్కడ గెలిచాడని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఆయన దూషణలకు కూడా దిగారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ఆరిమిల్లి స్పందిస్తూ.. ఘాటుగా వ్యాఖ్యానించారు.మరోవైపు.. సోషల్ మీడియాలో కారుమూరి బ్యాచ్ మరింత రచ్చ చేసింది. ఎమ్మెల్యే ఆరిమిల్లిపై తప్పుడు ప్రచారానికి దిగిందని ఆయన వర్గం నిప్పులు చెరుగుతోంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పొద్దుపోయాక.. మరోసారి రాధాకృష్ణ కారుమూరికి వార్నింగ్ ఇచ్చారు.ప్పుడు మాటలు మాట్లాడుతూ తప్పుడు వ్యవహారాలు చేసిన కారుమూరి నాగేశ్వరరావును నియోజకవర్గంలో ఇకపై తిరగనివ్వబోం. నోటి దురద కంట్రోల్ చేసుకోకుండా మాట్లాడుతున్నాడు. నూకలు చెల్లిస్తాం అని తీవ్రంగా విమర్శలు గుప్పించారు.దీనికి కౌంటర్‌గా వెంటనే స్పందించిన కారుమూరి.. నూకలు చెల్లిస్తాం అంటే, తనను హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.నాకు నూకలు చెల్లుతాయని ఎమ్మెల్యే ఆరిమిల్లి చెప్పడం చూస్తుంటే.. హత్య చేయాలని చూస్తున్నాం"అని వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ ఎన్నికల్లో తన ఇంటిని ముట్టడి చేయడం అందులో భాగమన్నారు. రోజుకి నాలుగు గంటలు తన గురించే ఆలోచిస్తూ ఎమ్మెల్యే ఆరమిల్లి బీపీ పెంచుకుంటున్నారని, చదువుకున్న అజ్ఞానితో తాను ఇక, మాట్లాడేది లేదని.. తనకు సంస్కారం ఉందని వ్యాఖ్యానించారు. మొత్తానికి తణుకు రాజకీయం ఒకరకంగా ఇరు పక్షాల మధ్య వణుకు పుట్టిస్తోంది.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఆ రోజే ప్రభుత్వ ప్రకటన



**హైదరాబాద్** :తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇంటర్ ఫలితాల కోసం వేచి చూస్తున్న విద్యార్థుల కు బిగ్ అప్డేట్ ఇచ్చింది. ఇంటర్ ఫలితాల కోసం పెద్ద సంఖ్యలో విద్యార్థులు వేచి చూస్తున్నారు. అటు ఏపీలో ఇంటర్ ఫలితాలు గత వారం విడుదల చేసారు. పదో తరగతి ఫలితాలు 23న విడుద ల చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, ఇప్పుడు తెలంగాణలో ఇంటర్ ఫలితాల విడుదల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.తెలంగాణలో ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. విద్యార్థుల ఉత్కంఠకు తెర దించుతూ ఈ నెల 22న ఫలితాల విడుదల చేయనున్నట్ల ప్రభుత్వం ప్రకటన చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ఫలితాలను ప్రకటించనున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో 22న ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సహా అధికారులు పాల్గొననున్నారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ కాగా, మార్చి 5వ తేదీ నుంచి 1532 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహించారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 9, 96,971 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరంతా రిజల్ట్స్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. మార్చి 18 నుంచే స్పాట్ వాల్యుయేషన్ను 19 కేంద్రాల్లో ప్రారంభించిన ఇంటర్ బోర్డు అనుకున్న సమయానికే ఫలితాలు ఇచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. తొలిసారిగా రాండమ్ రీవాల్యుయేషన్ సైతం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటర్మీడియట్ బోర్డ్ జాగ్రత్తలు తీసుకుంది. దీంతో రెండు దశల్లో పరిశీలన చేసిన తర్వాతే ఫలితాల వెల్లడికి ఇంటర్ బోర్డు సిద్ధమైంది. సిజిజి ఆమోద ముద్రలతో ప్రభుత్వం అనుమతి తీసుకొని ఈనెల 22న ఫలి తాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. ఫలితాల వెల్లడి త ర్వాత రీకౌంటింగ్, రీవాల్యుయేషన్‌కు సైతం అవకాశం ఇవ్వనున్నారు.

# బట్టేబాజ్ విజయసాయిరెడ్డి.. రాజ్ కసిరెడ్డి సంచలన ఆడియో



**అమరావతి:**మద్యం స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి సంచలన ఆడియో విడుదల చేశారు. తనపై వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలు ఖండిస్తూ తగిన సమయంలో విజయసాయిరెడ్డి బాగోతం బయటపెడతానంటూ హెచ్చరించారు. మద్యం స్కాంలో తనకు పోలీసులు నోటీసులు ఇచ్చారని, ఆ నోటీసులపై న్యాయ పోరాటం చేస్తున్నానని వివరించారు. కోర్టు తీర్పు తర్వాత విచారణకు సహకరిస్తానని ఆ వీడియోలో రాజ్ కసిరెడ్డి స్పష్టం చేశారు.ఏపీ లిక్కర్ స్కాంపై సిట్ విచారణ ఓ వైపు కొనసాగుతుండగా, మరోవైపు కేసులో పాత్రధారులు, సూత్రధారులుగా చెబుతున్న వారి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ప్రధానంగా మద్యం స్కాంలో కర్త, కర్మ, క్రియా అంతా మాజీ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెబుతున్న విషయం తెలిసిందే. గత నెలలో ఒకసారి ఈ విషయాన్ని చెప్పిన విజయసాయిరెడ్డి.. శుక్రవారం సిట్ విచారణ అనంతరం మళ్లీ అదే మాట చెప్పారు. మరోవైపు సిట్ విచారణకు రాకుండా పరార్ అయిన రాజ్ కసిరెడ్డిపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దీంతో మద్యం స్కాంలో తన పాత్ర లేదని, విజయసాయిరెడ్డి చెప్పిన మాటలను వింటూ మీడియా ఒకే రకమైన వాదన వినిపిస్తోందని రాజ్ కసిరెడ్డి తన ఆడియో సందేశంలో ఆరోపించారు. తన వాదనను కూడా మీడియా ప్రచారం చేయాలన్నారు. మద్యం స్కాంపై తనను సాక్షిగా పేర్కొంటూ విచారణకు రమ్మని పోలీసులు నోటీసిచ్చారని చెప్పారు. అయితే తన న్యాయవాదులు సలహా మేరకు ఆ నోటీసులపై హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. అదేవిధంగా ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశానని వెల్లడించారు. నోటీసులు ఇచ్చిన సమయంలో తాను విచారణకు వచ్చే సమయంలో ఏమైనా రికార్డులు తేవాలా? అని కూడా సిట్ అధికారులను కోరినట్లు చెప్పారు.కానీ, వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మాత్రం పదేపదే తన పేరు చెబుతుండటం,
దాన్ని మీడియా అంతే ప్రాధాన్యమిస్తూ ప్రచారం చేయడంపై రాజ్ కసిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. "బట్టేబాజ్ విజయసాయిరెడ్డి" అంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి వ్యవహారాలన్నీ తనకు తెలుసుని, తగిన సమయంలో ఆయన బాగోతం బయటపెడతానని తేల్చిచెప్పారు.

# శబరి ఎక్స్‌ప్రెస్‌పై తాజా సమాచారం

### : అయ్యప్ప స్వాములకు సౌకర్యం

**సికింద్రాబాద్** :వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగిం చాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుంది సీజన్‌లో. వాళ్లంతా కూడా రైళ్ల మీదే ఎక్కువగా ఆధారపడుతుంటారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు– పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.అదే సమయంలో సికింద్రాబాద్– తిరువనంతపురం మధ్య నడిచే శబరి ఎక్స్‌ప్రెస్‌పై తాజా సమాచారాన్ని వెల్లడించారు రైల్వే అధికారులు. ఈ ఎక్స్‌ప్రెస్‌కు కొత్తగా ఎల్‌హెచ్‌బీ బోగీలను అమర్చారు. ఈ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు ఈ ఎక్స్‌ప్రెస్‌కు అందుబాటులోకి రావడం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.జర్మనీకి చెందిన లింకె-హాఫ్మన్- బుష్క్ సంస్థ డిజైన్ చేసిన బోగీలు ఇవి.



చెన్నై, పంజాబ్‌లోని కపుర్తలా, రాయ్‌బరేలీల్లో గల రైల్వే కోచ్ ఫ్యాక్టరీల్లో ఇవి తయారవుతాయి. ఐసీఎఫ్ రూపొందించిన బోగీలతో పోల్చుకుంటే ఈ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు మరింత సౌకర్యంగా, విలాసవంతంగా ఉంటాయి.గరిష్టంగా 160 కిలో మీటర్ల వేగానికి అనుగుణంగా ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు రూపొందాయి. యాంటీ టెలిస్కోపిక్, అడ్వాన్స్‌డ్ న్యుమాటిక్ బ్రేక్ సిస్టమ్, యాంటీ కొలిషన్ అవాయిడ్ సిస్టమ్ ఇన్– బిల్ట్‌గా ఉంటాయి.

# ఫస్ట్ ఓవర్ 33, సెకండ్ ఓవర్ 40, థర్డ్ ఓవర్ 27 పరుగులు

ప్రస్తుత టీ20 జమానాలో ఏదయినా సాధ్యమే... క్రికెట్ చాలా ఫాస్ట్ అయిపోయింది. కేవలం 15-20 బంతుల్లో హాఫ్ సెంచరీ... 30-40 బంతుల్లో సెంచరీలు నమోదవుతున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో అయితే ధనాధన్ బ్యాటింగ్ తో పరుగులు వరద పారించే ఆటగాళ్లు వెలుగులోకి వస్తున్నారు... ఇప్పటికే కొందరు అతి తక్కువ బంతుల్లో సెంచరీ మోత మోగించారు. కేవలం 20 ఓవర్లలో ఓ జట్టు 300 పరుగులు చేయగలదన్న నమ్మకం వచ్చిందంటే ఐపిఎల్ లో హిట్టింగ్ ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అయితే టీ20 లే కాదు క్రికెట్ ఫార్మాట్ ఎంత మారినా ఓ రికార్డును మాత్రం అస్సలు బద్దలుగొట్టే అవకాశం లేదు. ఎంత గొప్ప హిట్టర్ అయినా కేవలం 3 ఓవర్లలోనే సెంచరీ చేయడం అసాధ్యం. ఈ ఫీట్ ను మన స్వాతంత్ర్యానికి ముందే అంటే 1931 లో సాధించాడో క్రికెటర్. ఇంతటి అద్భుత ఆటగాడు ఎవరు? మూడు ఓవర్లలోనే సెంచరీ అంటే ఆ విధ్వంసం ఎలా సాగింది? ఇక్కడ తెలుసుకుందాం. క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే పేరు సర్ బ్రాడ్ మాన్. ఈ ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ అంతర్జాతీయ క్రికెట్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అతడు ఈ తరానికి తెలియకపోవచ్చు... ముందుతరం క్రికెట్ అభిమానుల్లో ఈ పేరు తెలియవారు ఉండరు. సచిన్ టెండూల్కర్, గంగూలీ లాంటి దిగ్గజాలు సైతం బ్రాడ్ మాన్ ఆటను చూస్తూ పెరిగినవాళ్లే. ఈ క్రికెట్ దిగ్గజం



పేరిట అనేక ప్రపంచ రికార్డులు ఉన్నాయి. ఈ ధనాధన్ క్రికెట్ వచ్చాక కొన్ని రికార్డులు బద్దలయ్యాయి... కానీ 1931 లో అతడు ఆడిన గొప్ప ఇన్నింగ్స్ ను ఇప్పుడే కాదు ఎప్పటికీ ఎవరు బద్దలుగొట్టలేరు. ఆ టెస్ట్ క్రికెట్ జమానాలోనే టీ20 నే తలదన్నేలా ఆడాడు బ్రాడ్ మాన్. కేవలం 3 ఓవర్లలోనే సెంచరీ కొట్టడమంటే మామూలు విషయమా. 1931 లో ఆస్ట్రేలియా దేశవాళి క్రికెట్ లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు బ్రాడ్ మాన్. లిత్ గో పాటరీ జరిగిన మ్యాచ్ లో బ్లాక్‌హీత్ తరపున బరిలోకి దిగిన బ్రాడ్ మాన్ సెంచరీతో చెలరేగాడు. ఇప్పట్లా కాకుండా ఆ కాలంలో ఓవర్ కు 8 బంతులు వేయాల్సి ఉండేది. ఇలా 3 ఓవర్లలో అంటే 24 బంతుల్లోనే సెంచరీ బాది సరికొత్త రికార్డు నెలకొల్పాడు బ్రాడ్ మాన్. మాల్థాయిడ్ పిచ్ ఈ అద్భుత ఆటకు వేదికయ్యింది. క్రీజులోకి అడుగు పెడుతూనూ జూలు విదిల్చాడు బ్రాడ్ మాన్. బ్లాక్ వేసిన మొదటి ఓవర్లో 33 పరుగులు (6,6,4,2,4,4,6,1) పరుగులు రాబట్టాడు బ్రాడ్ మాన్. ఆ తర్వాత ఓవర్లో మరింత రెచ్చిపోయాడు... బేకర్ వేసిన ఈ ఓవర్లో ఏకంగా 40 పరగులు (6,4,4,6,6,4,6,4) రాబట్టాడు. మళ్ళీ బ్లాక్ బౌలింగ్ వేయగా ఇందులో 27 పరుగులు (1,6,6,1,1,4,4,6) పరుగులు చేసారు. ఇందులో రెండు సింగిల్స్ మరో బ్యాట్ మెన్ చేసినవి. ఇలా కేవలం మూడు ఓవర్లలోనే సెంచరీ బాది అరుదైన రికార్డు సాధించాడు బ్రాడ్ మాన్. ఈ మ్యాచ్ లో ఏకంగా 14 సిక్సర్లు, 29 ఫోర్లలో 256 పరుగులు చేసాడు బ్రాడ్ మాన్. ఇది అంతర్జాతీయ మ్యాచ్ కాకపోయిన బ్రాడ్ మాన్ ఊచకోత కారణంగా బాగా ప్రాచుర్యం పొందించింది. ఇలాంటి అనేక అద్భుత ఇన్నింగ్స్ బ్రాడ్ మాన్ ఖాతాలో ఉన్నాయి... కానీ ఇదిమాత్రం చాలా ప్రత్యేకం. ఇప్పటికీ ఈ ఇన్నింగ్స్ గురించి క్రికెట్ అభిమానులు మాట్లాడు కుంటున్నారంటే ఎంత స్పెషలో అర్థం చేసుకోవచ్చు.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అతి తక్కువ బంతుల్లోనే సెంచరీ రికార్డు విండీస్ విధ్వంసకర ప్లేయర్ క్రిస్ గేల్ పేరిట ఉంది. ఇతడు కేవలం 30 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. ఇది ఐపీఎల్ హిస్టరీలో ఫాస్టెస్ట్ సెంచరీ. గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడుతున్న సమయంలో ఏప్రిల్ 23, 2013లో పూణే వారియర్స్ జరిగిన మ్యాచ్ లో ఈ ఫీట్ సాధించాడు.

# కోహ్లీ లో లేకపోతే ఏం చెప్పిందో తెలుసా

విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడకపోతే, అది ఖచ్చితంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తో పాటు అతని కెరీర్ స్వరూపాన్ని కొన్ని విధాలుగా మార్చి ఉండేది. ఇక్కడ కొన్ని విషయాలు ఇలా ఉన్నాయంటూ చాట్ జీపీటీ తన సమాధానం ఇవ్వడం ప్రారంభించింది.ప్రస్తుతం ఐపీఎల్ లో ఫ్యాన్ బేస్ అధికంగా ఉన్న టీమ్ ఆర్సీబీ. కోహ్లీ ఆ టీమ్ లో లేకపోతే %=జదీ% గుర్తింపులో చాలా భిన్నంగా ఉండేది. కోహ్లీ చాలా కాలంగా ఫ్రాంచైజీకి ప్రధాన ముఖంగా ఉన్నాడు. అతని ఉనికి జట్టు ప్రజాదరణను కొనసాగించడంలో సహాయప డింది. కోహ్లీ లేకుండా లేకుండా రాయల్ ఛాలెం జర్స్ బెంగళూరు జట్టుకు బలమైన బ్రాండ్ ఉనికి దక్కివుండకపోవచ్చు. స్పాన్సర్‌లను ఆకర్షించడం కష్టం అయ్యేది.కోహ్లీ నాయకత్వంతో పాటు ప్లేయర్ గా అతని శైలీ జట్టుకు చాలా లాభం చేకూర్చింది. ముఖ్యంగా కెప్టెన్‌గా, వ్యూహాలు, ఆట శైలిని రూపొందించాయి. అతను వేరే జట్టులో



భాగమైతే, వారికి వేరే నాయకుడు ఉండేవాడు, జట్టు మ్యాచ్‌లను ఎలా సంప్రదించిందో, ఆటగాళ్ల డైనమిక్స్, వ్యూహాత్మక నిం ్ణయాలను కూడా మార్చేవాడు.కోహ్లీ కెరీర్ వేర్వేరు మైలురాళ్ళు, వృద్ధిని చూసి ఉండవచ్చు.అతను అగ్రశ్రేణి బ్యాట్స్‌మెన్‌గా మెరుగుపడిన ప్రదేశం, జట్టుతో స్థిరమైన ఎక్స్‌పోజర్ లేకుండా, అతని ఆట భిన్నంగా అభివృద్ధి చెంది ఉండవచ్చు. అదనంగా, అనుబంధం అతనికి ప్రపంచవ్యాప్తంగా భారీ అభి మానులను సంపాదించడంలో సహా యపడింది, అతను వేరే ఫ్రాంచైజీలో ఉంటే అంతగా ఉండే ఛాన్స్ లేకపోవచ్చు. టైటిల్‌ను గెలవకపోయినా, వారు చాలాసార్లు ఫైనల్స్‌కు చేరుకుంది. పరుగులలో కోహ్లీ సహకారం కీలకం. కోహ్లీ లేని ఇప్పటి స్థాయికి చేరుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉండవచ్చు. అలాగే, కోహ్లీ స్థానంలో మరింత మంది స్టార్ ప్లేయర్లు వచ్చి వుండవచ్చు. పట్ల కోహ్లీ తీవ్రమైన అభిరుచి జట్టు చుట్టూ ఒక ప్రత్యేకమైన అభిమానుల సంస్కృతిని సృష్టించింది. అతని అభిమానులు నమ్మకంగా, ఒకే గొంతుకతో జట్టు ఓడిపోయినా అండగా ఉన్నారు. కోహ్లీ కనెక్షన్ విడదీయరానిది. కోహ్లీ లేకుండా, లాంటి బలమైన అభిమానులను అభివృద్ధి చేయడానికి కష్టపడి ఉండవచ్చు.


# భూకంపం వస్తే ఏం చేయాలి చాట్ జీపీటీ



భూమి కంపించందంటే పెద్ద పెద్ద భవనాలే నేలమట్టం అయిపోతాయి. ఇక అందులో ఉండే వారు ప్రాణాలతో బయట పడటం చాలా కష్టం. అయితే చాలా మంది ప్రాణ భయంతో పరుగులు పెట్టేస్తారు. ఆ సమయంలో శిథిలాలు మీద పడి ప్రాణాలు కోల్పోతుంటారు. అయితే భయపడకుండా తెలివితేటలతో ప్రవర్తిస్తే భూకంప తీవ్రత నుంచి బయట పడవచ్చని చాట్ జీపీటీ చెబుతోంది. దానికి ఏం చేయాలో సూచనలు కూడా ఇచ్చింది. అవేంటంటే.. భూకంపం వచ్చినప్పుడు ఇంట్లోనే ఉంటే వెంటనే చేతులు, మోకాళ్లపై నేలపైకి వంగండి.బలమైన టేబుల్ లేదా డెస్క్ కింద మీ తల, మెడను ఉంచి రక్షణ పొందండి. లేదా చేతులతో కవర్ చేసుకోండి. భూమి కంపించడం ఆగే వరకు అలాగే ఉండండి. కిటికీలు, అద్దాలు, పడిపోయే ఫర్నీచర్‌కు దూరంగా ఉండండి. బయటకు పరిగెత్తకండి. వస్తువులు మీ మీద పడే ప్రమాదం ఉంటుంది. భవనాలు, స్తంభాలు, చెట్లు, విద్యుత్తు తీగలకు దూరంగా ఖాళీ ప్రదేశానికి వెళ్లండి.నేలపై వంగి, తల, మెడను రక్షించుకోండి.ఒకవేళ మీరు వెహికల్ నడుపుతుంటే సేఫ్ ప్లేస్ లో కారు లేదా బైక్ పార్క్ చేయండి. వంతెనలు, ఫ్లైఓవర్లు, సొరంగాలకు దూరంగా పార్క్ చేయండి. కంపనం ఆగేవరకు వాహనంలోనే ఉండండి.మీకు ఎక్కడైనా గాయాలు అయ్యాయేమో చెక్ చేసుకోండి.మీతో ఉన్న వారికి కూడా ఏమైనా గాయాలు అయ్యాయేమో చెక్ చేయండి. మీరు దెబ్బతిన్న భవనంలో ఉంటే జాగ్రత్తగా బయటకు వెళ్లండి. లిఫ్ట్‌లను వాడకండి.గ్యాస్ లేదా విద్యుత్ లీకేజీ ఉంటే వెంటనే ఆపండి.రేడియో, మొబైల్ లేదా ఇంటర్నెట్ ద్వారా అత్యవసర ప్రకటనలు వినండి.అత్యవసరమైతేనే ఫోన్ వాడండి.ఎందుకంటే ఛార్జింగ్ ఇష్యూ ఉంటుంది. అత్యవసర కాల్స్ మాట్లాడండి. మీరున్న ప్రదేశాన్ని ఖాళీ చేయమని అధికారులు అంటే చేయడానికి సిద్ధంగా ఉండండి.అవసరమైన వస్తువులు అంటే.. నీరు, ఆహారం, టార్చ్‌లైట్, మందులు, డాక్యుమెంట్లు, డబ్బు, పవర్ బ్యాంక్ ఇలాంటివి దగ్గర పెట్టుకోండి. అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మండి. పొరుగువారికి, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, వికలాంగులకు సహాయం చేయండి.

# టీమిండియా మాజీ కేప్టెన్ అజరుద్దీన్ పేరు తొలగింపు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరో వివాదానికి కేంద్రబిందువు అయింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఓ పెవిలియన్ స్టాండ్‌కు పెట్టిన భారత క్రికెట్ జట్టు మాజీ కేప్టెన్, హైదరాబాద్‌కే చెందిన మహ్మద్ అజరుద్దీన్ పేరును తొలగించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇది కాస్తా వివాదాన్ని రేపుతోంది.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎథిక్స్ ఆఫీసర్, అంబుడ్స్‌మన్ జస్టిస్ వీ ఈశ్వరయ్య ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఉప్పల్ స్టేడియం నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు మహ్మద్ అజారుద్దీన్ పేరు కొనసాగుతూ వస్తోన్న విషయం తెలిసిందే. టీమిండియా ప్లేయర్‌గా, కేప్టెన్‌గా క్రికెట్‌కు అజరుద్దీన్ అందించిన సేవలకు గుర్తింపుగా 2019లో నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు ఆయన పేరు పెట్టారు.సౌత్ పెవిలియన్ స్టాండ్‌కు హైదరాబాద్‌కే చెందిన మరో మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ పేరును పెట్టారు. 2019 డిసెంబర్‌లో భారత్- వెస్టిండీస్ టీ20 సిరీస్ ఆరంభానికి ముందు ఈ రెండు స్టాండ్లను ఆవిష్కరించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ అప్పట్లో ఈ నిర్ణయాన్ని తీసుకుంది.ఈ అపెక్స్ కౌన్సిల్



సమావేశానికి హెచ్‌సీఏ అధ్యక్షుడి హోదాలో అజరుద్దీన్ హాజరయ్యారని, నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు తన పేరును పెట్టాలంటూ ఒత్తిడి తీసుకొచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మేరకు లార్డ్స్ క్రికెట్ క్లబ్ కోశాధికారి సోమ్నా మిశ్రా హెచ్‌సీఏ అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేశారు.నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు అజరుద్దీన్ పేరు పెడుతూ అపెక్స్ కమిటీ తీసుకున్న నిర్ణయం 2018 నాటి హెచ్‌సీఏ రూల్ 38కు వ్యతిరేకమని సోమ్నా మిశ్రా వాదించారు. ఈ రూల్ ప్రకారం- ఆఫీస్ బేరర్లు తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకూడదని తెలిపారు. అదే సమయంలో- సర్వసభ్య సమావేశం ఆమోదంతో సౌత్ పెవిలియన్ స్టాండ్‌కు వీవీఎస్ లక్ష్మణ్ పేరు పెట్టడం వల్ల ఇబ్బందులు తలెత్తలేదు.స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంటూ కనిపించే నేమ్ బోర్డుపై అదనంగా ఎలాంటి పేర్లను కూడా పెట్టకూడదనే నిబంధన సైతం రూల్ బుక్‌లో ఉందని చెబుతున్నారు. అలాంటి నేమ్ బోర్డు ఏదైనా పెట్టాల్సి వస్తే హెచ్‌సీఏ సర్వ సభ్య సమావేశంలో ఓ తీర్మానాన్ని ఆమోదించాల్సి ఉంటుందని, అలాంటిదేదీ జరగలేదని సోమ్నా మిశ్రా తన పిటీషన్‌లో పేర్కొన్నారు.అంబుడ్స్‌మన్ విచారణకు అజరుద్దీన్ కూడా హాజరయ్యారు. తన వాదనలను వినిపించారు. తన పేరు విషయంలో హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అపెక్స్ కౌన్సిల్‌పై తాను ఎలాంటి ఒత్తిడినీ తీసుకుని రాలేదని అన్నారు. ఆ నిర్ణయం ఏకగ్రీవమని తెలిపారు. ఆ తరువాత జరిగిన సర్వసభ్యస మావేశాల్లోనూ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని వివరణ ఇచ్చారు. పేరు పెట్టడం వల్ల వ్యక్తిగత చెప్పారు.

# ఐపీఎల్ లో సగం పూర్తి ప్లే ఆఫ్ కు వెళ్లే జట్లు ఏవి




ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింట విజయం సాధించి పట్టికలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. పంజాబ్ కింగ్స్ కూడా ఏడు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో వారిని బలంగా అనుసరిస్తోంది. ఈ రెండు జట్లు ప్లేఆఫ్ బెర్త్‌లను దాదాపు ఖాయం చేసుకున్నట్లే కనిపిస్తున్నాయి.అసలు కథ ఇక్కడే మొదలవుతుంది! మిగిలిన రెండు ప్లేఆఫ్ స్థానాల కోసం ఏకంగా ఏడు జట్లు పోటీ పడుతున్నాయి. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ - ఈ మూడు జట్లు ఏడు మ్యాచ్‌ల్లో నాలుగింట గెలిచి 8 పాయింట్లతో సమంగా నిలిచాయి. వీరి తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ కూడా ఏడు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో 6 పాయింట్లతో రేసులో ఉన్నాయి.అయితే రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రం ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండే విజయాలతో పట్టికలో దిగువన నిలిచాయి. ప్లేఆఫ్‌కు చేరుకోవాలంటే ఈ జట్లు అద్భుతాలు చేయాల్సిందే! ప్రస్తుత సమీకరణాల ప్రకారం చూస్తే.. ఢిల్లీ, పంజాబ్ కాస్త సురక్షితమైన స్థానంలో ఉన్నప్పటికీ, గుజరాత్, బెంగళూరు, లక్నో, కోల్‌కతా, ముంబై మధ్య తప్పదు.

# ఐపీఎల్ లో ఆర్సీబీకి మళ్లీ షాక్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు-పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో వర్షం విలన్‌గా మారింది. చాలా సేపు వర్షం పడటంలో మ్యాచ్ జరగదేమో అనే సందేహాలు వచ్చాయి. అయితే, ఇరు జట్ల అభిమానుల ప్రార్థనలు ఫలించాయి. ఈ మ్యాచ్ 14-14 ఓవర్ల మ్యాచ్ గా జరిగింది. టాస్ గెలిచిన పంజాబ్ టీమ్ బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ కు దిగింది ఆర్సీబీ. అయి తే, పంజాబ్ కింగ్ అర్ష్‌దీప్ సింగ్ ఆకలితో ఉన్న సింహంలా ఆర్సీబీపై విరుచుకుపడ్డాడు. అలాగే, చాహల్, బ్రార్, జాన్సెన్ రాణించడంతో ఆర్సీబీ వరుసగా వికెట్లు సమర్పించుకుని 95/9 పరుగులు మాత్రమే చేసింది. ఆర్సీబీ ఇన్నింగ్స్ లో టిమ్ డేవిడ్ 50 పరుగుల సునామీ ఇన్నింగ్స్ ను ఆడాడు.ఈజీ టార్గెట్ తో సెకండ్ బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ టీమ్ కు మంచి ఆరంభం లభించింది. నేహల్ వధేరా 33 పరుగుల అజేయ ఇన్నింగ్ తో 12.1 ఓవర్లలోనే పంజాబ్ కింగ్స్ 5 వికెట్లు కోల్పోయి 98 పరుగులతో విజయాన్ని అందుకుంది.అర్ష్‌దీప్ సింగ్ 2019 సంవత్సరంలో తొలిసారి పంజాబ్ కింగ్స్ తరపున అరంగేట్రం చేశాడు. పంజాబ్ తరపున ఆడుతూ కేవలం 6 సంవత్సరాలలోనే అతను చరిత్ర సృష్టించాడు.


## అద్భుతమైన ఫీచర్లతో హెూండా డియో 125 లేటెస్ట్ మోడల్



హెూండా కంపెనీ తన ఫేమస్ స్కూటర్ డియో 125 2025 వెర్షన్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ తాజా ప్రమా ణాలకు అనుగుణంగా ఉండే ఇంజిన్‌తో తయా రైంది. ఇందులో అధునాతన ఫీచర్లు, వినియో గదారులకు నచ్చే ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయి. ఇది యువతకు తప్పకుండా నచ్చుతుంది. డియో 125 ను హెూండా కంపెనీ స్మార్ట్ అనే రెండు స్టైలిష్ వేరియంట్లలో ప్రవేశపెట్టింది. వేరియంట్ ఎక్స్ షోరూమ్ ధర రూ.96,749గా ఉంది. అదే సమయంలో ప్రీమియం స్మార్ట్ ఎక్స్ షోరూమ్ ధర రూ.1,02,144 గా ఉంది.ఈ కొత్త వెర్షన్లు, రోజువారీ ప్రయాణాలలో బాగా ఉపయోగపడతాయి. వాటి పనితీరు, సాంకేతికత నడిపేవారికి చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. ఈ స్కూటర్ల స్టైలిష్ డిజైన్స్ లేడీస్, జంట్స్ కి కూడా బాగా నచ్చుతాయి. అప్డేడ్ అయిన డియో 125 స్కూటర్ లో 4.2 అంగుళాల డిస్ప్లే ఉంది. ఇది మైలేజ్ రీడౌట్, ట్రిప్ మీటర్, పర్యావరణ సూచిక, రేంజ్ డేటా వంటి రియల్ టైమ్ సమాచారాన్ని అందించే ఫీచర్స్ ఉన్నాయి. ఇందులో టర్న్ బై టర్న్ నావిగేషన్ కూడా ఉంది. స్కూటర్ నడిపే వారికి ఈ ఫీచర్ చాలా బాగా నచ్చుతుంది.హెూండా రోడ్‌సింక్ యాప్ ద్వారా మీరు మీ స్మార్ట్‌ఫోన్‌ను కూడా కనెక్ట్ చేసుకోవచ్చు. దీని ద్వారా కాల్, ఎస్ఎంఎస్ నోటిఫికేషన్స్ కూడా పొందవచ్చు. ఈ స్కూటర్లో స్మార్ట్ కీ సిస్టమ్, టైప్ సి ఛార్జింగ్ పోర్ట్‌లు కూడా ఉన్నాయి.

125 ఐదు అద్భుతమైన రంగుల్లో లభిస్తుంది. అవి మ్యాట్ మార్వెల్ బ్లూ మెటాలిక్, పెర్ల్ డీప్ గ్రౌండ్ గ్రే, పెర్ల్ స్పోర్ట్స్ యెల్లో, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, ఇంపీరియల్ రెడ్. ఇవి రోజువారీ ప్రయాణానికి స్టైలిష్ లుక్‌ను జోడిస్తాయి.

# టెన్షన్ వద్దు.. లావాదేవీలపై లేదు




రూ.2,000 కంటే ఎక్కువ లావాదేవీలపై విధించడంపై చాలా చర్చ జరుగుతోంది. ఈ వార్త వినియోగదారుల దృష్టిని ఆకర్షిం చింది, సామాజిక మాధ్యమాల్లో ఊహా గానాలు చెలరేగాయి. డిజిటల్ చెల్లింపులపై వసూలు చేయడంపై ప్రభుత్వం స్పష్టత నిచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు డబ్బు చెల్లించడానికి, డబ్బు అందు కోవడానికి సహాయపడుతోంది."రూ.2,000 కంటే ఎక్కువ విధించాలని ప్రభుత్వం భావిస్తోందన్న వార్తలు అవాస్తవం. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన ఏదీ లేదు. కొన్ని సాధనాల ద్వారా వ్యాపారి తగ్గింపు రేటు వంటి ఛార్జీలకు వర్తిస్తుంది. జనవరి 2020 నుండి, డిసెంబర్ 30, 2019 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా వ్యక్తి నుండి వ్యాపారి తొలగించింది. ప్రస్తుతం లావాదేవీలకు వసూలు చేయనందున, ఈ లావాదేవీలకు వర్తించదు" అని పోస్ట్‌లో పేర్కొంది.ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను, ముఖ్యంగా తక్కువ విలువైన లావాదేవీలను ప్రోత్సహిస్తోంది. దీనికోసం 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రోత్సాహక పథకం అమలులో ఉంది:నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం, ద్వారా లావాదేవీలు మార్చిలో రూ.24.77 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

# రూ.6.83 లక్షల కోట్లు



**ముంబై:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) వద్ద ఎంత బంగారం ఉందో తెలుసా..? ఈ ఫిబ్రవరి నాటికి ఆర్‌బీఐ 879 టన్నులు పోగేసింది. ఆర్‌బీఐ తాజా డేటా ప్రకారం.. ఈ నిల్వల ప్రస్తుత విలువ 7,999 కోట్ల డాలర్లు. అంటే, మన కరెన్సీలో దాదాపు రూ.6.83 లక్షల కోట్లు. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో విదేశీ మారక (ఫారెక్స్) నిల్వలను వివిధీకరించడంతో పాటు మారకం రేటు హెచ్చుతగ్గుల కారణంగా నిల్వల విలువ తగ్గకుండా ఉండేందుకు ఆర్‌బీఐ గడిచిన కొన్నేళ్లుగా పసిడి నిల్వలను వేగంగా పెంచుకుంటూ వస్తోంది. గత ఏడాది చివరి నాటికి మన ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 11.4 శాతానికి పెరిగింది. 2019లో ఇది కేవలం 6.7 శాతంగా ఉంది.2024లో 72.6 టన్నులు కొనుగోలుప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) డేటా ప్రకారం.. గత సంవత్సరంలో ఆర్‌బీఐ 72.6 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. తద్వారా వీటి నిల్వలను మరో 9 శాతం పెంచుకుంది. ప్రపంచ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు 2024లో మొత్తం 1,045 టన్నుల బంగారాన్ని పోగేయగా.. అందులో ఆర్‌బీఐదే రెండో అత్యధిక కొనుగోలు. గత ఏడాదిలోని 12 నెలల్లో 11 నెలలు ఆర్‌బీఐ ఈ నిల్వలను పెంచుకుంటూ వచ్చింది.2023లో పోగేసిన 16 టన్నులతో పోలిస్తే, 2024లో ఆర్‌బీఐ నాలుగు రెట్లకు పైగా బంగారం కొనుగోలు చేసింది.ఇంతక్రితం 2021లోనూ ఇదే స్థాయిలో కొనుగోళ్లు జరిపింది.

ఆ ఏడాది నిల్వలను 77.5 టన్నుల మేర పెంచింది.ఈ ఏడాదిలోనూ మొదటి రెండు నెలల్లో (జనవరి, ఫిబ్రవరి) 2.8 టన్నులు కొనుగోలు చేసింది.ఆర్‌బీఐ సహా ప్రపంచ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లన్నీ పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటున్నాయి. గత మూడేళ్లుగా ఏటా 1,000 టన్నులకు పైగా కొనుగోళ్లు జరిపాయి.

# మళ్లీ ట్రూజెట్ విమాన సర్వీసులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రాంతీయ విమానయాన సంస్థ 'ట్రూజెట్' మళ్లీ తన విమాన సర్వీసులు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం తన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్‌ఓసీ) పునరుద్ధరించాలని కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఓ సీఏ)కు ట్రూజెట్ దరఖాస్తు చేసినట్లు తెలిసింది. ఎంఓసీఏ ఇందుకు ఆమోదం తెలిపితే పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) నుంచి కంపెనీ తన పాత ఎయిర్ ఆపరేషన్స్ పర్మిట్ (ఏఓపీ)ను పునరుద్ధరించుకోవాల్సి ఉంటుంది. వీటికి తోడు కంపెనీ బోర్డులోని సభ్యుల నియామకాలకూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అనుమతి అవసరం. ఈ అనుమతులన్నీ పూర్తి చేసి ఈ ఏడాది ఆగస్టు లేదా సెప్టెంబరు మధ్య కాలంలో హైదరాబాద్ నుంచి మళ్లీ కొద్దిపాటి ఏటీఆర్ టర్బో విమానాలతో ప్రాంతీయ విమాన సర్వీసులు ప్రారంభించాలని ట్రూజెట్ భావిస్తోంది.,రూ.100 కోట్ల పెట్టుబడి: విమాన సర్వీసుల సమాచారం.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# 300కోట్ల సినిమాతో దుమ్ములేపి ఇప్పుడు ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్న హీరోయిన్



తెలుగు అమ్మాయి అయిన ఐశ్వర్యా రాజేష్ కోలీవుడ్‌లో సెటిల్ అయ్యింది. అక్కడే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. హీరోయిన్‌గా నిలబడింది. స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత తెలుగులోకి వచ్చింది. ఇక్కడ బాగానే సినిమాలు చేసింది. నాలుగైదు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. కొన్ని కీలకపాత్రలు పోషించింది. ఇద్దరు ముగ్గురు పిల్లలకు తల్లిగానూ చేసింది. నటనకు ప్రయారిటీ ఇస్తూ సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది. ఐశ్వర్యా రాజేష్ ఇటీవల సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో మెప్పించిన విషయం తెలిసిందే. ఇందులో వెంకటేష్‌కి జోడీగా భాగ్యం పాత్రలో నటించింది. తనదైన కామెడీతో నవ్వులు పూయించింది. ఈ చిత్రం మూడు వందల కోట్లకుపైగా కలెక్షన్లని సాధించింది. దీంతో ఐశ్వర్య 300కోట్ల మూవీలో భాగమైందని చెప్పొచ్చు. ఇంతటి భారీ కలెక్షన్లని సాధించిన తన తొలి మూవీ ఇదే కావడం విశేషం. సక్సెస్ జోరులో ఉన్న ఐశ్వర్య అభిమానులకు ట్రీట్ ఇస్తుంది. ఆమె గ్లామర్ ట్రీట్‌తో ఆకట్టుకుంటుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నెటిజన్లని కట్టిపడేస్తున్నాయి. ఫ్యాన్స్ కి విజువల్ ట్రీట్ అని, వీకెండ్ ట్రీట్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. వయిలెట్ కలర్ కోట్ లో ఐష్ లుక్స్ చూస్తే మతిపోవాల్సిందే. ఈ సందర్భంగా ఐశ్వర్యా రాజేష్ పోస్ట్ పెడుతూ, ఎప్పుడూ సంతోషంగా ఉండాలని, నిత్యం ప్రకాశించాలని, మీలా మీరు ఉండాలని పేర్కొంది. ఆమె పోస్ట్, ఆమె ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. నెటిజన్లని కనువిందు చేస్తున్నాయి. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం మూడు తమిళ చిత్రాలు, ఒక కన్నడ చిత్రంలో నటిస్తుంది.

# సినిమాని ఖూనీ చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు.. నెగటివ్ ప్రచారంపై విజయశాంతి మాస్ వార్నింగ్



లేడీసూపర్ స్టార్ విజయశాంతి చాలా కాలం తర్వాత మళ్లీ సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఆ మధ్య సరిలేరు నీకెవ్వరు చిత్రంలో నటించిన ఆమె ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో నటించింది. కళ్యాణ్ రామ్ హీరోగా తెరకెక్కిన చిత్రమిది. శుక్రవారం విడుదలైన ఈ మూవీకి మిశ్రమ స్పందన లభిస్తుంది. అయితే ఆడియెన్స్ నుంచి పాజిటివ్ టాక్ వస్తుందని టీమ్ శనివారం సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేసింది. ఇందులో విజయశాంతి నెగటివ్ ప్రచారం చేస్తున్న వారికి మాస్ వార్నింగ్ ఇచ్చింది.

సినిమాని ఖూనీ చేయాలని కొంత మంది దృష్ట శక్తులు పని చేస్తున్నాయి..కొంత మంది సినిమాని డిస్టర్బ్ చేయడానికే ఉంటారు. అది వాళ్ల సంస్కారం, దానికి మనం ఏం చేయడానికి లేదు. అది వాళ్ల సాడిజం అంటారో, ఇంకేమంటారో నాకు తెలియడం లేదు. సినిమాని ఖూనీ చేయాలని కొంత మంది దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నారు.వాళ్లందరికి వార్నింగ్ ఇస్తున్నా. దయజేసి ఇలాంటివి ఆపండి. ఇది మంచి పద్ధతి కాదు, ఏ రూపంలోనైనా మీరు వస్తున్నారు, డిస్టర్బ్ చేస్తున్నారు. థియేటర్‌కి వెళితే ఆడియెన్స్ అద్భుతంగా ఉందంటున్నారు, పాజిటివ్‌గా చెబుతున్నారు. వెళ్లి వాళ్లకి చెమ్చా గిరి చేసుకోండిః విజయశాంతివారిలాగే మీరు కూడా మనస్ఫూర్తిగా ధీవించడం నేర్చుకోండి. మీకు ఎవరైనా వెనకాల గెలుకుతూ, ఏదో ఎక్కిస్తూ మైండ్ వాష్ చేస్తుంటే వాళ్ల వద్దకు వెళ్లి చెమ్చా కొట్టుకోండి. కానీ సినిమాని నాశనం చేసేలా ఎలాంటిది రాయొద్దు. ఏ సినిమా అయినా కొన్ని కోట్లు ఖర్చు పెట్టి తీస్తారు, హీరోలు, హీరోయిన్లు, టెక్నీషియన్లు ఇలా టీమ్ అంతా ఎంతో కష్టపడి, ఖర్చు చేసి తీస్తారు.అలాంటి వాళ్లని, ఆ సినిమాని ఇబ్బంది పెట్టడమే అవుతుంది కదా, ఇలా అందరిని బాధ పెట్టడం సరైనది కాదు. వాంటెడ్‌గా కొన్ని చేస్తున్నారు, నేను కూడా చూస్తున్నాను. వింటున్నాను, ఇది మంచి పద్ధతి కాదు. ఏ సినిమా అయినా, ఏ హీరోమూవీ సినిమా అయినా ఇలా చేయడం సరికాదు. చిల్లర పనులు మానుకోండి.. ఇండస్ట్రీని బతకనివ్వండి..బాగున్న సినిమాని బాగాలేదని, బాగలేని మూవీని బాగుందని చెప్పడం, నెగటివ్ ప్రచారం చేయడం ఏంటిది? ఇలా చేస్తే కొన్ని జీవితాలు పోతాయి. మేమంటే ఎప్పుడో వచ్చాం, నలభై ఏళ్లుగా ఉన్నాం, ఎన్నో దాటేసి వచ్చాం. కానీ ఇప్పుడున్న జనరేషన్ ఎన్ని హోప్స్ పెట్టుకుంటారు. సినిమానే లైఫ్‌గా ఉన్నారు, వాళ్ల జీవితాలతో ఆడుకోకండి.అలాగే కోట్లు పెట్టి సినిమాని తీస్తున్న దర్శక, నిర్మాతలు, హీరోలు, హీరోయిన్ల జీవితాలను నాశనం చేయాలనుకుంటున్నారే మిమ్మల్ని మాత్రం క్షమించకూడదు. దయజేసి కంట్రోల్‌గా ఉండండి, ఇలాంటి చిల్లర పనులు మానుకోండి, సినిమా ఇండస్ట్రీని బతికించండి అని తెలిపింది విజయశాంతి.

అర్జున్ సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో తనదైన స్టయిల్లో రెచ్చిపోయింది. నెగటివ్ ప్రచారం చేసేవారికి అదిరిపోయే వార్నింగ్ ఇచ్చింది విజయశాంతి.

# మోహన్ బాబు కాలర్ పట్టుకుని, గెట్ అవుట్ అన్న సీనియర్ హీరో ఎవరో తెలుసా



టాలీవుడ్ లో కాంట్రవర్సీ స్టార్ అంటే వెంటనే మోహన్ బాబు గుర్తుకు వస్తారు. మోహన్ బాబు మాత్రమే కాదు ఆయన ఫ్యామిలీకి కూడా వివాదాలు కొత్త కాదు. ట్రోలర్స్ ఎక్కువగా టార్గెట్ చేసేది కూడా మోహన్ బాబు అండ్ ఫ్యామిలీనే. ఈ కుటుంబంలో మంచు మనోజు తప్పించి మిగతా ముగ్గురు స్టార్స్ పై విపరీతమైన ట్రోల్స్ రావడం అందరికి తెలిసిందే. వారు ఏం మాట్లాడినా.. అందులో పాయింట్స్ తీసుకుని మీమ్స్ చేస్తుంటారు.మంచు ఫ్యామిలీ మీమ్స్ విషయంలో కేసులు కూడా పెట్టారు . ఇక రీసెంట్ గా మంచు మనోజ్, విష్ణు మధ్య ఆస్తి గొడవలు, పోలీస్ కేసులు, చూస్తునే ఉన్నాం. ఇలా మంచు ఫ్యామిలీ అంటే టాలీవుడ్ లో వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్నారు. మొదటి నుంచి మోహన్ బాబుకి కోపం ఎక్కువ అని టాలీవుడ్ అంత తెలుసు. కొన్ని విషయాలు ముఖం మీదనే చెప్పెయ్యడం, ఆవేశంతో ఊగిపోవడం, చిరంజీవితో గొడవలు ఇలా చెప్పడానికి ఆయన గురించి చాలా ఉన్నాయి. అయితే మోహన్ బాబు ఓ సారి టాలీవుడ్ లో సౌమ్యుడిగా పేరున్న సీనియర్ హీరో, క్యారెక్టర్ ఆర్టిస్ట్ మురళీ మోహన్ తో కూడా గొడవపడ్డాడని మీకు తెలుసా? మురళీమోహన్, మోహన్ బాబు చాలా క్లోజ్ గా ఉంటారు, బావా.. బావా అని పిలుచుకుంటుంటారు. అయితే ఓ సందర్భంలో మాత్రం మాట మాట పెరిగి కాలర్ పట్టుకునే వరకూ వచ్చిందట. ఓ సారి సెలబ్రిటీ క్రికెట్ లీగ్ జరపాలని నిర్ణయించుకున్నారట మా టీమ. అప్పుడు మా అధ్యక్షుడిగా మురళీ మోహన్ ఉన్నారు. అప్పటికి మోహన్ బాబు వారసులు విష్ణు, మనోజు ఇండస్ట్రీకి రాలేదు. అయితే ఈ మ్యాచ్ లో విష్ణు, మనోజ్ లు కూడా ఆడాలని మోహన్ బాబు అన్నారట. కాని దానికి మురళీ మోహన్ ఒప్పుకోలేదు. ఇది ఇండస్ట్రీలో ఉన్నవారు ఆడేది. మీఇద్దరు కొడుకులు ఇండస్ట్రీలోకి రాలేదు కదా అని అన్నారట. మోహన్ బాబు వెంటనే కుదరు ఆడాల్సిందే. అవన్నీ నాకు తెలియవు అని సీరియస్ అయ్యారు. సౌమ్యుడిగా పేరున్నమురళీమోహన్ కు కూడా కోపం వచ్చింది. ఇద్దరు మాట మాట అనుకుని కాలర్ పట్టుకునేవరకూ వెళ్లిందట విషయం. మోహన్ బాబు చొక్క పట్టుకుని గెట్ అవుట్ అన్నారట మురళీ మోహన్. ఈ విషయాన్ని మురళీ మోహన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆతరువాత కొన్ని రోజులకు దాసరి నారాయణ రావు కూతురు పెళ్ళికి వెళ్ళి వస్తూ..ఫ్లైట్ లో ఇద్దరి మధ్య మాటలు కలిశాయని ఆయన అన్నారు. మోహన్ బాబు నా దగ్గరకు వచ్చి సారి బావ.. అని చేయి పట్టుకుని అడిగారు. నేను కూడా సారి చెప్పి.. ఇవ్వనీ మామూలే అని నవ్వుకుంటూ మాట్లాడాము అని మురళీ మోహన్ అన్నారు. మోహన్ బాబు కోపిష్టి అని అంతా అంటారు కాని.. మనసు మాత్రం చాలా మంచిది అన్నారు మురళీమోహన్.

# నేనే అమ్మాయినైతే కమల్ హాసన్ ని ప్రేమించి పెళ్లిచేసుకుంటా

## – స్టార్ హీరో



కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు. ఇప్పటి వరకు తెలుగులో సినిమా చేయకపోయినా డబ్బింగ్, రీమేక్ చిత్రాలతో ఆయన ఇక్కడ మంచి గుర్తింపు పొందారు. రజినీకాంత్ జైలర్ సినిమాలో ఆయన ఏ ఎంట్రీ నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి. అయితే శివరాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర కలిసి నటించిన మోస్ట్ అవైటెడ్ మూవీ '45' రిలీజ్ కి రెడీ అవుతోంది. ఆగస్టు 15న పాన్ ఇండియా లెవెల్లో దీన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాతో ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జాన్య దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రాన్ని ఎస్పీ స్వరాజ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రీసెంట్ గానే చెన్నైలోని పీవీఆర్ సత్యం థియేటర్‌లో ఈ చిత్ర తమిళ టీజర్‌ను విడుదల చేశారు. ఈ ఈవెంట్‌లో హీరోలు శివరాజ్ కుమార్, ఉపేంద్రతో పాటు దర్శకుడు అర్జున్ జాన్య, నిర్మాత రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ మాట్లాడుతూ చేసిన కామెంట్స్ ఫుల్ వైరల్ గా మారాయి.ఆయన మాట్లాడుతూ.. చెన్నై తన జీవితానికి చాలా స్పెషల్ ప్లేస్ అని చెప్పుకొచ్చారు. తాను ఇక్కడే పుట్టాను, పెరిగాను, చదివాను అని తెలిపారు. తనకొచ్చిన మొదటి అవకాశం ఇక్కడి నుంచే అని.. ఎన్నో మధుర జ్ఞాపకాలు ఈ నగరంతో ఉన్నాయని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ హీరో కావాలని కోరుకోలేదని, తనకు హీరో అంటే కమలహాసన్, అమితాబ్ బచ్చన్ లాంటి వాళ్లే అని, వాళ్లే తన ఫేవరెట్స్ అని చెప్పారు.ముఖ్యంగా కమలహాసన్ గురించి మాట్లాడుతూ, "ఆయనంటే నాకు ఎంత ఇష్టం అంటే, నేను అమ్మాయినైతే ఆయనను ప్రేమించి పెళ్లి చేసుకునేవాడిని" అని హాస్యంగా వ్యాఖ్యానించారు. అంతే కాకుండా నటుడిగా ఎన్నో విజయాలు, అపజయాలను ఎదుర్కొన్నానని వెల్లడించారు. కానీ వాటిని ఎప్పుడూ తలకెక్కించుకోలేదని.. జీవితంలో పెద్ద సవాళ్లు ఎదురయ్యాయని వాపోయారు. తల సర్జరీ, క్యాన్సర్ వంటి అనుభవాలనూ దాటి వచ్చానని చెప్పారు.

## బిగ్ బాస్ లవర్స్ కు బ్యాడ్ న్యూస్, ఈసారి సీజన్ లేనట్టే, కారణం ఏంటో తెలుసా



ఫ్యామిలీ ఆడియన్స్ కు బాగా దగ్గరైన రియాల్టీషో బిగ్ బాస్. హాలీవుడ్ లో బిగ్ బ్రదర్ గా స్టార్ట్ అయ్యి.. ఇండియాలో బిగ్ బాస్ గా కంటిన్యూ అవుతోన్న ఈ షో.. మన దేశంలో కూడా అన్ని భాషల్లో పాపులర్ అయ్యింది. బిగ్ బాస్ హిందీలో ఇప్పటికే 18 సీజన్లు కంప్లీట్ చేసుకోగా.. కన్నడాలో 11 సీజన్లు కంప్లీట్ చేసుకుంది.ఆతరువాత తెలుగు, తమిళ భాషల్లలో 8 సీజన్లు కంప్లీట్ అయ్యాయి. ప్రతీ భాషలో బిగ్ బాస్ సూపర్ హిట్ అయ్యింది. తెలుగులో కూడా కింగ్ నాగార్జున హోస్టింగ్ లో బిగ్ బాస్ తెలుగు రియాల్టీ షో సూపర్ సక్సెస్ సాధించింది. అయితే తాజా సమాచారం ప్రకారం బిగ్ బాస్ కు బ్రేక్స్ పడబోతున్నట్టు తెలుస్తోంది. అయితే ఆగిపోబోతున్నట్టు ప్రచారం జరుగుతున్నది తెలుగు బిగ్ బాస్ కాదు, హిందీ బిగ్ బాస్. హిందీ బిగ్ బాస్ ను అన్ని సీజన్లు సల్మాన్ ఖాన్ హోస్టింగ్ చేశారు. బిగ్ బాస్ కు వెళ్ళిన చాలామంది బాలీవుడ్ లో మంచి కెరీర్ ను కొనసాగిస్తున్నవారు ఉన్నారు.ఇంత సక్సెస్ అయిన బిగ్ బాస్ హిందీ ఎందుకు ప్రాబ్లమ్స్ లో పడిందంటే.ఈ షోకు సబంధించిన బినిజయ్ ఆసియా, ఎండేమోల్ సంస్థలతో కలర్స్ టీవీ కి గత రెండు నెలల నుండి విబేధాలు వచ్చినట్టు తెలుస్తోంది. దాంతో బిగ్ బాస్ షోతో పాటు ఈ సంస్థల నుండి ప్రసారమయ్యే 'ఖత్రోమ్ కి ఖిలాడీ' ప్రోగ్రామ్ కూడా రద్దు చేసే ఆలోచనలో ఉన్నారట టీమ్. అయితే ఈ విషయంలో అఫీషియల్ ఇన్ ఫర్మేషన్ లేదు, ఈ సంస్థల నుంచి అధికారిక ప్రకటన కూడా రాలేదు. అయితే ఇండస్ట్రీలో మరో కొత్త వాదన వినిపిస్తోంది. ఈ షోలు కంప్లీట్ గా రద్దు కావడంలేదు, ఇప్పుడు కాస్త బ్రేక్స్ పడ్డాయి అంతే.. ఈ షోల డేట్స్ వాయిదా పడుతున్నాయని కొంతమంది అంటున్నారు.మరి ఈ విషయంలో వినిపిస్తున్న వార్తల్లో ఎంత నిజముందో చూడాలి. బిగ్ బాస్ రియాలిటీ షో ని ఇండియా వైడ్ అన్ని భాషల్లో నిర్వహిస్తున్నది ఎండేమోల్ సంస్థనే.

## మే నెలాఖరులో నికితా రాయ్



ప్రముఖ బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఇప్పటికే పలు దక్షిణాది చిత్రాలలో నటిం చింది. అయితే తొలిసారి ఆమె తెలుగులో 'జటాధర' చిత్రంలో నటిస్తోంది. సుధీర్ బాబు హీరోగా ఈ పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతోంది. 'జటాధర'లో వైవిధ్యభరితమైన పాత్రను చేస్తున్న సోనాక్షి సిన్హా మరో హిందీ చిత్రంలోనూ డిఫరెంట్ క్యారెక్టర్ చేస్తోంది. 'నికితా రాయ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సోనాక్షితో పాటు పరేశ్ రావెల్ అర్జున్ రామ్ పాల్ సుహైల్ నయ్యర్ కీలక పాత్రలు చేస్తున్నారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు.ఎన్.వి.బి.ఎఫ్. సమర్పణలో నిర్మితమౌతున్న 'నికితా రాయ్' మూవీని సోనాక్షి సిన్హా సోదరుడు కుశ్ ఎస్. సిన్హా డైరెక్ట్ చేశాడు.

మెయిన్ స్ట్రీమ్ హిందీ సినిమాలు టచ్ చేయని అంశాలను 'నికిత రాయ్' మూవీలో చూపించబోతున్నామని, ఈ సస్పెన్స్ థ్రిల్లర్ తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నిర్మాతలు నిక్కీ భగ్నాని, విక్కీ భగ్నాని చెబుతున్నారు. ఈ మూవీకి పవన్ కృపలాని రచన చేశారు.

## కొత్త కారు కొన్న ఏ.ఆర్.రెహమాన్ కాస్ట్ ఎంతో తెలుసా



సంగీత దర్శకుడు, గాయకుడు, గీత రచయిత, సంగీతకారుడు, ఇలా మల్టీ టాలెంట్ తో ఆస్కార్ రేంజ్ కు వెళ్ళిన వ్యక్తి ఏ.ఆర్. రెహమాన్. భారతీయ సినిమాతో పాటు ప్రపంచ సినిమాలో కూడా పేరు గాంచిన వ్యక్తి. ఇండియాన్ సిని మాతో పాటు అంతర్జాతీయ సినిమాల్లో అడుగుపెట్టారు రెహమా న్.ఒక సినిమాకి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారంటే ఆ పాట మాత్రమే కాదు, సినిమా కూడా సూపర్ డూపర్ హిట్ అవుతుందని చాలా మంది దర్శకులు, నిర్మాతలు నమ్ముతారు. 'రోజా' సినిమా నుండి 'థగ్ లైఫ్' సినిమా వరకు ఎన్నో సినిమాలకు సంగీతం అందించారు. భార్యతో విడిపోతున్నట్లు ప్రకటించి పెద్ద వివాదాన్ని సృష్టించారు. జూన్ 5న విడుదల కానున్న థగ్ లైఫ్ సినిమాకి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించారు.ఈ సినిమాలోని 'జింగుచా' అనే పాట, మొదటి సింగిల్ ట్రాక్‌గా విడుదలై సోషల్ మీడియాలో అభిమానుల నుండి మంచి ఆదరణ పొందింది. కొద్ది రోజుల క్రితం, తమిళ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తమిళ భాషకు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించనున్నట్లు రెహమాన్ ప్రకటించారు. తమిళ భాషపై అంత ఇష్టం కలిగిన వ్యక్తి ఏఆర్ రెహమాన్. తాజాగా రెహమాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటోను పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ లో కొత్త కారుతో ఆయన కనిపించార. కొత్త ఎలక్ట్రిక్ కారును తను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఎరుపు రంగులో ఉన్న ఈ కారు ధర 30 లక్షల వరకు ఉంటుందని అంచనా.

## ఆకట్టుకునేలా జింఖానా మూవీ ట్రైలర్

తెలుగువారి ముందుకు 'ప్రేమలు' చిత్రంతో వచ్చాడు నస్లెన్ అతని తాజా చిత్రం 'అలప్పుళ జింఖానా' మలయాళంలో చక్కని విజయాన్ని అందుకుంది. 'ప్రేమలు'కు తెలుగు లో లభించిన ఆదరణను దృష్టి పెట్టుకుని నస్లెన్ లేటెస్ట్ మూవీని 'జింఖానా' పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్ ఇతర కీలక పాత్రలను పోషించారు. ఖలీద్ రహ్మాన్ దర్శకత్వంలో దీనిని ప్లాన్ బి మోషన్ పిక్చర్స్, రీలిస్టిక్ స్టూడియోస్ బ్యానర్స్ నిర్మించారు.ఏప్రిల్ 25న తెలుగులో విడుదల కాబోతున్న 'జింఖానా' మూవీ ట్రైలర్ ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి శనివారం విడుదల చేశారు. బాక్సింగ్ నేర్చుకునేందుక సిద్ధపడ్డ కొద్ది మంది కుర్రాళ్ళ కథ ఇది. బాక్సింగ్ ను సరదాగా నేర్చుకోవాలనుకున్న వీరి జీవితాలను ఆ క్రీడ ఎలా మార్చేసిందన్నదే కథ. బాక్సింగ్ అంటే కేవలం పంచ్ లు ఇవ్వడం కాదు... క్రమశిక్షణ కూడా అనేది వారు తెలుసుకుంటారు. సరదాగా మొదలెట్టిన బాక్సింగ్ క్లాసెస్ వారి జీవితాలను ఊహించని మలుపులు తిరుగుతుంది. అవేమిటనేది తెర మీద చూడాల్సిందే అంటున్నారు దృకుడు ఖలీద్ రహ్మాన్. విష్ణు విజయ్ సంగీతాన్ని అందించగా, జిమ్షి ఖలీద్ సినిమాటోగ్రఫీ విజువల్ ట్రీట్ గా ఉండబోతోందని ఖలీద్ తెలిపారు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656